మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి

బుధవారం 20 నవంబరు 2024 పేజీలు 8

- అందుబాటులో ఇంటర్‌నెట్, ఫోన్ బ్యాంకింగ్ సౌకర్యం
- రైతులకు రూ. 256 కోట్ల రుణాలు
- మరో 20 కొత్త బ్రాంచ్‌ల ఏర్పాటుకు ప్రతిపాదనలు
- అక్రమార్కులకు శిక్ష తప్పదు
- డిసిసిబి చైర్మన్ మామిళ్లపల్లి విష్ణువర్ధన్ రెడ్డి



## వాణిజ్య బ్యాంకులకు ధీటుగా
# సహకార బ్యాంకు సేవలు




**మహబూబ్‌నగర్ బ్యూరో, మేజర్ న్యూస్ :** ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో రైతుల కు అన్ని రకాల సహకార బ్యాంక్ రుణాలు అంది స్తున్నట్లు డిసిసిబి చైర్మన్ మామిళ్లపల్లి విష్ణువర్ధన్ రెడ్డి తెలిపారు. వాణిజ్య బ్యాంకులకు ధీటు గా సహకార బ్యాంకుల ద్వారా సేవలందించేందుకు అన్ని రకాల చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. సింగిల్ విండో సొసైటీలో సభ్యత్వం కలిగిన రైతులకు పంట రుణాలతో పాటు వారి ఆర్థిక అభ్యున్నతికి తోడ్పడే విధంగా వివిధ పథకాల ద్వారా పొలాల తనకాపై రుణాలు ఇస్తున్నాము అని తెలిపారు. రైతు కుటుంబాలకు పిల్లల విదేశీ చదువుల కోసం రూ. 25 లక్షల నుండి 30 లక్షల వరకు రుణాలు ఇస్తున్నట్లు తెలిపారు. సూర్య దినపత్రికకు ఆయన ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు. ఈ సందర్భంగా విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ పట్టణ గ్రామీణ ప్రాంతాలు రైతులకు ఇండ్లు కట్టుకోవడానికి సహకారా బ్యాంక్ ద్వారా రుణాలు ఇస్తున్నట్లు తెలిపారు. రైతులకు మరింత మెరుగైన సేవలు అందించుటకు గాను వాణిజ్య బ్యాంకుల మాదిరిగా ఇంటర్‌నెట్ ఫోన్ బ్యాంకింగ్ సేవలను అందుబాటులోకి తీసుకొస్తున్నట్లు తెలిపారు. రైతు రుణాలు తీసుకోవడంలో చూపిస్తున్న శ్రద్ధ తిరిగి చెల్లించడంలోను చూపిస్తే బ్యాంకులు ఆర్థిక పరిపుష్టిని సాధిస్తాయి అన్నారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో 78 సహకార సొసైటీలు, 22 సహకార బ్రాంచ్‌లు పనిచేస్తున్నాయి అని తెలిపారు. సొసైటీలు బ్యాంకుల ద్వారా నిబంధనలకు అనుగుణంగా రైతు అభివృద్ధి ధ్యేయంగా ఆర్థిక లావాదేవీలు కొనసాగిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. సుదూర ప్రాంతాల నుండి రుణాల కోసం రైతులు ఇబ్బంది పడకుండా వారికి అందుబాటులో ఉండేలా జిల్లాలో కొత్తగా మరో 20 సహకార బ్రాంచ్‌లను ఏర్పాటు చేసేందుకు నిర్ణయించినట్లు తెలిపారు. ఇందులో భాగంగా కొత్త బ్రాంచ్‌ల ఏర్పాటు కోసం ఆర్‌బిఐకు తగు ప్రతిపాదనలు పంపించడం జరిగిందన్నారు. ఇందుకు సంబంధించి సర్వే పూర్తి అయిందని త్వరలో బ్రాంచ్‌లు ఏర్పాటు చేసి రైతులకు మెరుగైన సేవలు అందిస్తాము అని తెలిపారు. మద్దూరు, కోస్గి, భూత్పూర్, కోయిల్‌కొండ, ధరూర్, ఐజ, ఉండవెల్లి క్రాస్ రోడ్, పాన్‌గల్, చిన్నంబావి, పెద్ద కొత్తపల్లి, పెబ్బేర్, ఘణపూరం, అమ్రాబాద్, ఒంగోరు, కొందుర్గు, కేశంపేట, కొత్తూరు, కడ్తాల్, మిడ్జిల్ మండలాల్లో క్రొత్త సహకార బ్రాంచ్‌లు ఏర్పాటు చేయడం జరుగుతుం దన్నారు. బిజినెస్ పరంగా ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఇప్పటి వరకు 1500 వందల కోట్ల వ్యాపారం జరిగింది అని తెలిపారు. ఇటు రైతులు అటు వ్యాపార్థులు బాగు పడాలన్నదే బ్యాంక్ ఉద్దేశ్యం అని అన్నారు. ఇదిలా ఉండగా 105 సంవత్సరాల చరిత్ర కలిగిన మహబూబ్ నగర్ జిల్లా సహకార బ్యాంక్ ఇప్పటి వరకు నిరంతరం రైతు సేవలో ఉందన్నారు. పరిపాలన పరంగా ఎవైన తప్పులు జరిగితే సరిదిద్దాల్సిన బాధ్యత బ్యాంక్ అధికారులపై, పాలకులపై ఉంటుందన్నారు. బాంక్‌ను బదునం చేసే పనులు చేయవద్దు అని చైర్మన్ హితవు పలికారు. ఇక్కడ కంపూటర్ల కొనుగోలులో అవినీతి అక్రమాలు జరిగాయి అని

మిగతా 2లో

# రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా టోకెన్లు జారీ చేయాలి

## - జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్



**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్ :** పత్తి కొనుగోళ్లలో రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా టోకెన్లు జారీ చేయాలని జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్ అన్నారు. మంగళవారం ఉండవల్లి శివారులోని వరసిద్ధి వినాయక పత్తి మిల్లులో ఏర్పాటు చేసిన సీసీఐ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మితంగా తనిఖీ చేసి, కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మిల్లులో రైతులు తెచ్చిన పత్తి నాణ్యతను పరిశీలించారు. ప్రత్యేకంగా పత్తి తేమ శాతాన్ని తేమమీటర్ ద్వారా తనిఖీ చేశారు. రైతులు ప్రభుత్వ నిబంధనలు ప్రకారం కొనుగోలు కేంద్రాలకు పత్తిని ఆరబెట్టి తీసుకొని వస్తే గిట్టుబాటు ధర లభిస్తుంది అన్నారు. సీసీఐ కొనుగోలు కేంద్రాల వద్ద రద్దీ పెరగకుండా రైతులకు టోకెన్లు జారీ చేయాలని, టోకెన్‌లో సూచించిన విధంగా ఆయా తేదీలలో మాత్రమే రైతులు మిల్లులోకి అనుమతించి కొనుగోలు ప్రక్రియను కొనసాగించాలని అధికారులకు ఆదేశించారు. ప్రతి వారం నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేసి, సేకరించిన ప్రతి వివరాలను ఎప్పటికప్పుడు నమోదు చేయాలన్నారు. అలాగే రైతుల వివరాలు తెలిపే చార్ట్ సిద్ధం చేయాలని, అందులో రైతుల సంఖ్య, వారు కలిగి ఉన్న పత్తి పరిమాణం, రైతు పేరు, ఫోన్ నంబర్, ఎకరాల సంఖ్య, మిల్లుకు తీసుకువచ్చే పత్తి పరిమాణం వంటి వివరాలు ఉండాలి వ్యవసాయ అధికారులకు ఆదేశించారు. ఈ జాబితాను మార్కెటింగ్ అధికారి, పోలీసు శాఖ, సీసీఐ అధికారులకు, మిల్లర్లకు అందజేయాలని, జాబితాలో ఉన్న వివరాల ఆధారంగా మాత్రమే రైతులను మిల్లులోకి అనుమతించాలని అన్నారు. ప్రతి రైతును ఒక రోజు ముందు ఫోన్ ద్వారా సంప్రదించి, వారి పత్తిని మిల్లుకు తీసుకొని రావలసిందిగా తెలియజేయాలని అన్నారు. అధికారులు అందరూ సమన్వయంతో పనిచేసి పత్తి కొనుగోలు ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మార్కెటింగ్ అధికారి పుష్పమ్మ, జిల్లా వ్యవసాయ అధికారి సక్రియా నాయక్, అలంపూర్ మార్కెట్ యార్డ్ చైర్మన్ దొడ్డప్ప, సీ.సి.ఐ. ప్రతినిధి రాహుల్, సంబంధిత అధికారులు వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన - ప్రజా విజయోత్సవాలు

## - జెండా ఊపి కళాయాత్ర వాహనాన్ని ప్రారంభించిన కలెక్టర్



**నాగర్‌కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** ప్రజా పాలన కళాయాత్ర సమాచార, జిల్లా పౌర సంబంధాల శాఖ ఆద్వర్యంలో తెలంగాణ సాంస్కృతిక కళాకారులతో వాహనాన్ని ప్రత్యేకంగా ఫ్లెక్సీ బ్యానర్ల తో సిద్ధం చేయగా, మంగళవారం నాగర్ కర్నూల్ సమీకృత కలెక్టరేట్ కార్యాలయ ఆవరణలో నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, జెండా ఊపి కళాయాత్ర వాహనాన్ని ప్రారంభించారు. ప్రజాపాలన - ప్రజా విజయోత్సవాలు, ఈ నెల 19-11-2024 నుంచి డిసెంబర్ 07-12-2024, దాకా జిల్లాలోని 04 మున్సిపాలిటీలు, 20 మండలాల్లోని ఆయా గ్రామాల్లో రాష్ట్ర ప్రభుత్వ అమలు చేస్తున్న ఆరు గ్యారంటీలు మహాలక్ష్మి, ఇందిరా మహిళాశక్తి, గృహ జ్యోతి, రైతు రుణమాఫీ, ఇందిరమ్మ ఇండ్ల, ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు, స్కిల్ డెవలప్మెంట్ పై నాగర్ కర్నూలు జిల్లా వ్యాప్తంగా నాగర్ కర్నూల్, కల్వకుర్తి, కొల్లాపూర్, అచ్చంపేట మున్సిపాలిటీలతో పాటు, 20 మండలాల్లోని మండలానికి మూడు గ్రామాల చొప్పున ఎంపిక చేసిన మేజర్ గ్రామపంచాయతీలలో రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో కొనసాగుతున్న పథకాలపై కళాకారులు ప్రజలకు వివరించి, ప్రచారం చేయనున్నారు. నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం డిసెంబర్ 7 వ తేదీ నాటికి సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం జిల్లాలోని ఏర్పాటుచేసిన సంక్షేమ పథకాలను తెలంగాణ సంస్కృతిక కళాకారులు గ్రామ గ్రామాన ప్రజలకు అవగాహన కల్పించి ప్రభుత్వ పథకాల లబ్ధి అంశాలపై ప్రజల్లో మరింత అవగాహన పెంచేందుకు కళాకారులు విస్తృతంగా ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కళాజాత బృందాన్ని సూచించారు.

మిగతా 2లో





## చైర్ పర్సన్ ఎంపికలో..
# గెలిచిందేవరు.. ఓడిందేవరు !



**మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్:** జడ్చర్ల మున్సిపల్ చైర్ పర్సన్ పదవికి అభ్యర్థి ఎంపికలో గెలిచిందేవరు.. ఓడిందేవరనే చర్చ పట్ట ణంలో జోరందుకుంది. సంఖ్య పరంగ బీఆర్ఎస్ పార్టీకి అవసరమైన బలం ఉన్నప్పటికీ, బీఆర్ఎస్ పార్టీ పెద్దలు తాము అనుకున్న అభ్యర్థిని చైర్‌పర్సన్ పదవికి ఎంపిక చేసుకో లేక అభ్యర్థి ఎంపికలో విఫలం చెం దారన్న చర్చ పార్టీ శ్రేణులను వేధి స్తోంది.అయితే బీఆర్ ఎస్ పార్టీ కౌన్సిలర్లు కొందరు కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి కి టచ్ లోకి వెళ్లడంతో చైర్ పర్సన్ అభ్యర్థి ఎంపికలో రాజకీయ కోణం ఆసక్తిని కలిగించింది. ఇందులో ఎ మ్మెల్యే అనిరుద్ రెడ్డి తనకు అను కూలమైన వ్యక్తిని చైర్ పర్సన్ పద వికి ఎంపిక చేసే విధంగా బీఆర్ఎస్ పార్టీలో చక్రం తిప్పారన్న చర్చ సాగుతోంది. ఈ నేపథ్యంలోనే జడ్చర్ల మున్సిపల్ రాజకీయం ఆసక్తిని కలి గిస్తుంది. చైర్‌పర్సన్ ఎవరనేది ము ఖ్యం కాదు, అభ్యర్థి ఎంపికలో చక్రం తిప్పిందెవ్వరనే చర్చ జోరందుకుంది. బీఆర్ఎస్ పార్టీలో కాంగ్రెస్ ఎమ్మె ల్యే పొలిటికల్ స్టెప్పులేయడం చర్చ నీయాంశమైంది. ఇదిలావుండగా జ డ్చర్ల మున్సిపాలిటీకి కొత్త చైర్‌పర్సన్‌గా ఎన్ని కైన కోనేటి పుష్పలత గత కొంతకాలంగా కాంగ్రెస్ పార్టీకి చెందిన జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి తో సన్నిహితంగా ఉంటున్నట్లు పట్టణంలో బాహాటంగా చర్చ నడుస్తోంది. చైర్ పర్సన్ పదవీ కోసం రాజకీయ మంత్రాంగం నడిపినట్లు తెలిసింది. బీఆర్ఎస్‌కు చెందిన ముగ్గురు కౌన్సిలర్లు పార్టీ మారడం వెనుక కీలక పరిణా మాలు చోటు చేసుకున్నట్లు సమాచారం. ప్రస్తుతం బీఆర్ఎస్ పార్టీలో కొనసాగుతున్న కొందరు కౌన్సిలర్లు కూడ ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డితో ములాఖత్ అయినట్లు తెలిసింది. సోమవారం జరిగిన మున్సిపల్ చైర్ పర్సన్ అభ్యర్థి ఎపికలో తాము అనుకున్న అభ్యర్థిని ఎంపిక చేయ కుంటే మా దారి మేము చేసుకుంటా మని కొందరు కౌన్సిలరు మాజీ ఎ మ్మెల్యే లక్ష్మారెడ్డి తో అన్న ట్లు సమా చారం. ఈ నేపథ్యం లోనే కోనేటి పుష్పలత జడ్చర్ల

మిగతా 2లో

## సహకార బ్యాంకు సేవలు

(మొదటి పేజీ తరువాయి)

ఈ వ్యవహారంలో సిఓను ప్రకాశ్‌ను సస్పెండ్ చేయడం జరిగిందన్నారు. ఇప్పటివరకు ముగ్గురు సిఈఓలు కుబేరుడు, ప్రకాశ్, లక్ష్మయ్యలు వివిధ కారణాలతో సస్పెండ్‌కు గురి అయ్యారు అని ఆయన తెలిపారు. సొసైటీలను బతికించడానికి పాలకులు, బ్యాంక్ అధికారులు సమిష్టిగా పనిచేయాలని కోరారు. సహకార చట్టం నుండి ఎవ్వరు తప్పించుకోలేరు అని బ్యాంక్ పరిధిలో గాని సొసైటీ పరిధిలో గాని నిధులు దుర్వినియోగం అయితే అందుకు బాధ్యులపై శిక్షలు తప్పవన్నారు. జిల్లా మంత్రి, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజా ప్రతినిధులు అధికారుల సహకారంతో డిసిసి బ్యాంక్‌ను మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తాను అని మామిళ్లపల్లి విష్ణువర్ధన్‌రెడ్డి స్పష్టం చేశారు.

## ప్రజాపాలన - ప్రజా విజయోత్సవాలు

(మొదటి పేజీ తరువాయి)

జిల్లాలోని ప్రజలు రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న సంక్షేమ పథకాలను పూర్తిగా అవగాహన చేసుకుని సద్వినియోగం చేసుకునేందుకు ఇదిఒక మంచి సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ప్రతిరోజు ప్రతి మండలం నుండి ఎంపిక చేసిన మూడు గ్రామాల్లో కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ దేవ సహాయం, జిల్లా పౌర సంబంధాల అధికారి కిరణ్ కుమార్, కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్, డిపిఆర్ఓ కార్యాలయ సిబ్బంది, తెలంగాణ సాంస్కృతిక శాఖ కళాజాత బృందం సభ్యులు భాస్కర్, శివ, జెల్లి కృష్ణ, పార్వతమ్మ, శైలజ తదితరులు పాల్గొన్నారు.

## గెలిచిందేవరు.. ఓడిందేవరు !

(మొదటి పేజీ తరువాయి)

మున్సిపాలిటీకి కొత్తచైర్‌పర్సన్‌పదవికి ఎంపికైన ట్లు తెలిసింది. అనుకున్నదొక్కటి అవినీతి ఆరోపణలతో గద్దె దిగిన దోరెపల్లి లక్ష్మీ స్థానంలో బీఆర్ ఎస్ టౌన్ ప్రెసిడెంట్ కావాలి నర్సింహా భార్య 22వ వార్డు కౌన్సిలర్ కావాలి శ్రీశైలమ్మ ను చైర్ పర్సన్ పదవికి ఎంపిక చేయాలని పార్టీ శ్రేణులు భా వించాయి. ఇదే విషయాన్ని మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి సైతం పార్టీ ముఖ్యుల ముందు ఫైనల్ చేశాడు. కానీ ఊహించని విధంగ జడ్చర్ల రాజకీయం మలుపు తిరిగింది. పార్టీ శ్రేణులు అనుకున్నట్లు కాకుండ ఊహకు అందని విదంగా 14వ వార్డు కౌన్సిలర్ కోనేటి పుష్పలత చైర్ పర్సన్ పదవికి ఏకగ్రీవంగా ఎన్నిక కావడం విశేషం.

## ప్రజా పాలన కళాయాత్ర ప్రారంభించిన కలెక్టర్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్‌న్యూస్:** ప్రజా పాలన కళాయాత్ర సమాచార, జిల్లా పౌర సంబంధాల అధికారి రషీద్ అహ్మద్ ఆధ్వర్యంలో తెలంగాణ సాంస్కృతిక కళాకారులతో వాహనాన్ని ప్రత్యేకంగా ఫ్లెక్సీ బ్యానర్ల తో సిద్ధం చేయగా జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ప్రారం భించారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా విజయోత్సవాలు ఈ నేటి నుంచి డిసెంబర్ 7 వరకు జిల్లాలోని నారాయణపేట, మక్తల్, కోస్గి, మున్సిపాలిటీలు, 13 మండలాల్లోని ఆయా గ్రామాల్లో రాష్ట్ర ప్రభుత్వ అమలు చేస్తున్న ఆరు గ్యారంటీలు మహాలక్ష్మి, ఇందిరా మహిళాశక్తి, గృహ జ్యోతి, రైతు రుణమాఫీ, ఇందిరమ్మ ఇండ్లపై ప్రచారం చేయనున్నారు. అన్ని మున్సిపాలిటీలోని ఆయా వార్డుల్లో, ప్రతి మండలం నుంచి మూడు గ్రామాల్లో కార్యక్రమాలు నిర్వహించనున్నారనీ తెలిపారు.జిల్లా పౌర సంబంధాల అధికారి ఎం ఏ రషీద్, ఈ.డి.ఎస్.సి. కార్పొరేషన్ ఖలీల్,తెలంగాణ సాంస్కృతిక కళాకారులు పాల్గొన్నారు.

## పెన్షనర్లకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి

### - తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ వినతి



**పాలమూరు మేజర్ న్యూస్ :** పెన్షనర్లకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ తెలంగాణ ఆల్ పెన్షనర్స్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం కలెక్టర్ విజయేందిర బోయికి వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆ సంఘం అధ్యక్ష కార్యదర్శులు కె. రామదాసు, నరసింహ మాట్లాడుతూ ఏళ్ల తరబడి పెన్సనర్ల సమస్యలు అపరిష్కృతంగా ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 11 నెలలు గడుస్తున్నా ఇచ్చిన హామీలు అమలు చేయకపోవడం బాధాకరమన్నారు. దసరా, దీపావళి పండుగల సందర్భంగా 3 డిఏలు వస్తాయనుకుంటే, ఒక్క డి ఏ ప్రకటన ఇచ్చి 17 వాయిదాల్లో చెల్లిస్తామని పేర్కొనడం తో పెన్షనర్లు తీవ్ర వేదనకు గురయ్యారనీ తెలిపారు. అన్ని కార్పొరేట్ ఆస్పత్రులలో హెల్త్ కార్డులు అమలు చేయాలనీ, 1జూలై 2023 నుండి పి ఆర్ సి అమలు చేయాలని, ఈ కుబేర్ లో పేరుకుపోయిన పెండింగ్ బిల్లులను చెల్లించాలని, కమ్యూటేషన్ వాల్యూ ని 12 సంవత్సరాలకు కుదించాలనీ డిమాండ్ డిమాండ్ చేశారు. వినతిపత్రం వచ్చిన వారిని ఆ సంఘం నాయకులు ఎన్.కిష్టయ్య ,జి.రాములు, బి.హన్మంతు, టీ.ఈశ్వరయ్య గౌడ్,కె.రాములు, ఇ.కె.నరేష్ ఉన్నారు.

# అటవీ శాఖ ముఖ్య కార్యదర్శి తో ఎమ్మెల్యే మెగా రెడ్డి ప్రత్యేక సమావేశం

### - సానుకూలంగా స్పందించిన అటవీ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ డోబ్రియల్



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** వనపర్తి నియోజకవర్గ పరిధిలో గతంలో చేపట్టిన పనులకు సంబంధించి పలు సమస్యల కారణంగా పెండింగ్లో ఉన్న పలు అభివృద్ధి పనులపై మంగళవారం %ఫ్రీ% మల్లు రవి గారు, %మీూా% తూడి మేఘారెడ్డి సంబంధిత అటవీశాఖ అధికారులతో ప్రత్యేకంగా సమావేశం అయ్యారు ఈ మేరకు సమస్యల పరిష్కారానికి అటవీశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ డోబ్రియల్ సానుకూలంగా స్పందించినట్లు వారు పేర్కొన్నారు. 1 వనపర్తి నుంచి బైపాస్ రోడ్ రాజపేట తాండ వరకు కొత్తకోట –ఆత్మకూరు రోడ్డుకు అనుసంధానం వనపర్తి పాలకేంద్ర నుంచి అంజనగిరి వరకు బైపాస్ రోడ్డు కొల్లాపూర్ రోడ్డుకు అనుసంధానం గాను సర్వేనెంబర్ 55,%జ% 56 నుంచి 17.139 "హెక్టార్లను" కేటాయిస్తూ రావాల్సిన ప్రభుత్వ అనుమతులపై 3 స్పోర్ట్స్ స్కూల్ ఏర్పాటుకు సంబంధించి సర్వేనెంబర్ 86 నుంచి 12 ఎకరాల 8 గుంటలు అదేవిధంగా సర్వేనెంబర్ 25 నుంచి 12 గుంటల భూమి సేకరణపై అదేవిధంగా అంజనిగిరి తాండకు బీటీ రోడ్డు కోసం సర్వేనెంబర్ 6 నుంచి 0.69 హెక్టార్ల సేకరణ గురించి చెరువు ముందరి తండా వయా పెద్దతండ నుంచి బుద్యా నాయక్ తండ వరకు సర్వే నెంబర్ 455 నుంచి 0.87హెక్టార్ల కేటాయింపు పై కాన్ చెరువు కెనాల్ కోసం 45 సర్వే నెంబర్ నుంచి 2.13 గుంటల భూమి500 %మీూ% కెనాల్ పొడవు కేటాయింపు కోసం వనపర్తి మునిసిపాలిటీలోని 8వ వార్డు శ్రీనివాసపురంకు స్మశాన వాటిక కోసం సర్వేనెంబర్ 55లో 1ఎకరం భూమి సేకరణ కోసం హాకీ స్టేడియం నిర్మాణం కోసం సర్వే నెంబర్ 56 లో ఐదు ఎకరాలను కేటాయింపు సమస్యలపై వెంటనే ప్రభుత్వం అనుమతులు జారీ చేయాలని వారు కోరినట్లు పేర్కొన్నారు వనపర్తి నియోజకవర్గ పరిధిలో చేపట్టే ఈ అభివృద్ధి పనులకు సంబంధించి త్వరలోనే పూర్తిస్థాయిలో అనుమతులు అందుతాయని అనుమతులు అందిన వెంటనే పనులు మొదలవుతాయని %ఫ్రీ, మీూా% లు పేర్కొన్నారు ఈ సమావేశంలో వనపర్తి అటవి శాఖ జిల్లా అధికారి రామాంజనేయులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బిసీ, ఎస్సీ, ఎస్టి, ఈబీసీ, ప్రజలకు విద్య, వైద్యం, ఉపాధి, భూమి, ఇల్లు అన్ని వసతులు ప్రభుత్వమే కల్పించాలి : ధర్మ సమాజ్ పార్టీ



**రేవల్లి మేజర్ న్యూస్ :** రేవల్లి మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయంలో మంగళవారం రోజు ధర్మ సమాజ్ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలోని 90 శాతం మంది బిసీ ,ఎస్సీ, ఎస్టి ఈ బీ సీ ప్రజలకు విద్య, వైద్యం, ఉపాధి, భూమి, ఇల్లు వంటి అన్ని సౌకర్యాలు, వసతులు ప్రభుత్వ మే కల్పించాలని, మండల ఎమ్మార్వో లక్ష్మి దేవికి వినతి పత్రాన్ని అందించడం జరిగింది. రేవల్లి మండల ధర్మ సమాజ్ పార్టీ ప్రధాన కార్యదర్శి దొడ్ల నాగరాజు మాట్లాడుతూ నిరుపేదలైన పేద ప్రజలందరికీ ప్రభుత్వమే అత్య ఆధునికమైనాయువంటి ఉచిత వైద్యాన్ని అందించాలని, అర్హతతో కూడినటువంటి ఉపాధిని, ప్రజలందరికీ గౌరవమైనటువంటి పనిని అందించాలని, ఇల్లు లేని వారికి 200 గజాల స్థలంలో నాలుగు గదులు ఇల్లును కట్టించి నిరుపేదలకు అందించాలని, ఒక ఎకరం పొలం, నీటి సౌకర్యం కలిగినటువంటి భూమిని ప్రతి నిరు పేద ప్రజలకు అందించాలని, ఈ ఐదు అంశాల ద్వారానే ప్రజల మౌలిక మార్పు జరుగుతుందని, మాకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చే ఆరు గ్యారెంటీలు వద్దు ఈ ఐదు గ్యారంటీలే అత్యవసరంగా అమలు చేయాలని, ధర్మ సమాజ్ పార్టీ ప్రభుత్వం ముందు డిమాండ్ చేస్తుంది. జిల్లా ప్రధాన కార్యదర్శి జి .ఎల్ల స్వామి రేవల్లి మండల కార్యదర్శి కె . ఎల్ల స్వామి, కోశాధికారి జి .కురుమయ్య మహారాజ్ , మండల కమిటీ సభ్యులు బి . శ్రీను, సుల్తాన్, గోవర్ధన్ తదితరులుపాల్గొన్నారు.

## గ్రామాలలో ప్రతీ ఇంటికి వ్యక్తిగత మరుగుదొడ్డి తప్పనిసరి : జిల్లా కలెక్టర్



**నాగర్ కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** ప్రతి ఇంటికి మరుగుదొడ్డి తప్పని సరని నాగర్ కర్నూల్ కలెక్టర్ బాదావత్ సంతోష్ పేర్కొన్నారు. ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవం-2024 సందర్భంగా మంగళవారం నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో మన 'మరుగుదొడ్డి- మన ఆత్మ గౌరవం'అనే అంశంపై నిర్వహించిన సమావేశానికి నాగర్ కర్నూలు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ.ఈ నవంబర్ 19 నుంచి డిసెంబర్ 10 వరకు జిల్లాలోని అన్ని గ్రామాలను ఓపెన్ డెఫికేషన్ ఫ్రీ (ఓడీఎఫ్) ప్లస్ మోడల్ గ్రామాలుగా మార్చేందుకు అవగాహన సదస్సులు నిర్వహించను న్నామన్నారు. మల్కాపూర్ గ్రామానికి చెందిన భాగ్యమ్మ, అంజనమ్మ, నరసమ్మ, శ్యామలమ్మ, గుడిపల్లి గ్రామానికి చెందిన నిర్మల లకు మరుగుదొడ్ల మంజూరు పత్రాలను అందజేశారు. అనంతరం కలెక్టర్ ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవం సందర్భంగా మరుగుదొడ్ల అవగాహన పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ దేవ సహాయం, పిడి డిఆర్డిఏ చిన్న ఓబులేసు, డీఈఓ గోవిందరాజులు, డిఎంహెచ్ఓ స్వరాజ్యలక్ష్మి, ఆర్డబ్ల్యూఎస్ ఈఈలు శ్రీధర్ రావు, సుధాకర్ సింగ్, డి డబ్ల్యు ఓ రాజేశ్వరి, లబ్ధిదారులు, ఎంపీడీవోలు ఇతర కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# "ఉపాధి హామీ పనులపై అధికారుల అసహనం"

### - సామాజిక తనిఖీలో వెల్లడైన తప్పొప్పులు - ఉపాధి పనులలో గుంతలు తవ్వారు.. మొక్కలు లేవు..

### - మండలంలో 56,468 రూపాయల రికవరీ - ఫీల్డ్ అసిస్టెంట్లకు 5 వేలు జరిమానా



**అమరచింత, మేజర్ న్యూస్:** మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా అమరచింత మండల పరిధిలోని గ్రామాలలో చేసిన పనులపై సామాజిక తనిఖీలో వెల్లడైనా తప్పొప్పులపై అడిషనల్ డిఆర్డిఏ నాగేంద్రం అసహనం వ్యక్తం చేశారు. మంగళవారం అమరచింత మండల కేంద్రంలోని డిఎంఆర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఆవరణలో మూడవ విడత సామాజిక తనిఖీ ప్రజా వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని అన్ని గ్రామాలలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం లో ఫీల్డ్ అసిస్టెంట్ల పనితీరు సక్రమంగా లేదని నాగేంద్రం విచారం వ్యక్తం చేశారు. ఉపాధి హామీ పథకం ద్వారా పనిచేసిన కూలీల వివరాలు సక్రమంగా రికార్డులలో వివరించలేదని ఫీల్డ్ అసిస్టెంట్ల పై అడిషనల్ డి ఆర్ డి ఏ. నాగేంద్రం ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉపాధి హామీ పథకం ద్వారా ఉపయోగించే ఏడు రకాల రికార్డులను సక్రమంగా ఫీల్డ్ అసిస్టెంట్లు వినియోగించుకోవడంలేదని అసహనం వ్యక్తం చేశారు. కొన్ని గ్రామాలలో ఉపాధి హామీ పథకంలో మొక్కలను నాటుటకు గుంతలు త్రవ్వారని, కానీ మొక్కలను మాత్రం నాటలేదని సామాజిక తనిఖీలో వెల్లడైనట్లు ఆయన తెలిపారు. ఉపాధి హామీ పథకం ద్వారా 85% పనులను చెయ్యాలని, రికార్డులలో ఉపాధి కూలీల పేర్లను తప్పొప్పులను వ్రాసినట్లు తెలుస్తోందని ఆయన అన్నారు. ఉపాధి కూలీల మస్టర్స్ లో బినామీ పేర్ల మీద డబ్బులను దండుకున్నట్లు సామాజిక తనిఖీలో వెల్లడైందని నాగేంద్ర తెలిపారు. ఉపాధి హామీ పనులు చేస్తున్నప్పుడు క్షేత్రస్థాయిలో అధికారులు కూడా పర్యవేక్షణ లోపం కనిపిస్తున్నట్లు వెల్లడైందని తెలిపారు. కొంకనివాని పల్లెలో హరితహారం లో మొక్కలు నాటడానికి గుంతలు తవ్వారు, ఇప్పటివరకు ఆ గుంతలలో మొక్కలు నాటకపోవడం వల్ల డబ్బులు వృధా గా ఖర్చయినట్లు చూపిస్తున్నారు. ఉపాధి హామీ పనులలో ఫీల్డ్ అసిస్టెంట్లు డబ్బులను దుర్వినియోగం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. మండల పరిధిలోని అన్ని గ్రామాలలో ఫీల్డ్ అసిస్టెంట్లు అనేక అవకతవకలకు పాల్పడినట్లు సామాజిక తనిఖీలో రుజువైనట్లు ఆయన తెలిపారు. మండల పరిధిలోని అన్ని గ్రామాలలో సామాజిక తనిఖీలో 56,468 రూపాయలు రికవరీ చేయాలని,5 వేల రూపాయలు కొందరి ఫీల్డ్ అసిస్టెంట్లకు జరిమానా విధించినట్లు సామాజిక తనిఖీ అధికారులు వెల్లడించారు. పంచాయతీ రాజ్ శాఖ ఏఈ 32 వేలు రికవరీ చేయాలని ఆదేశించారు. త్వరలోనే మండల పరిధిలో ని ఫీల్డ్ అసిస్టెంట్లకు షోకాజ్ నోటీసులు పంపుతున్నట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీడి సుల్తాన్, సామాజిక తనిఖీ అధికారి రహీం, ఎంపీడీవో శ్రీనివాసులు, ఎస్ఆర్పి కె. ముత్తయ్య, ఎంపీ ఓ నరసింహయ్య, మధునాపురం ఎంపీ ఓ బాలయ్య, ఏపీవో రఘు, టెక్నికల్ అసిస్టెంట్ రఘుపతి రెడ్డి, సామాజిక తనిఖీ అధికారులు, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## బెస్ట్ అవైలబుల్ పథకం బకాయిలు తక్షణమే విడుదల చేయాలి

### - కలెక్టరేట్ ఏవో శంకర్‌కు కెవిపిఎస్ వినతి



**పాలమూరు మేజర్ న్యూస్ :** బెస్ట్ అవైలబుల్ పథకం బకాయిలను వెంటనే విడుదల చేయాలని కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు మాణిక్యం రాజు ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఏవో శంకర్‌కు మంగళవారం వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా మాణిక్యం రాజు, నాయకులు మనోహర్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఎస్సీ ఎస్టీ విద్యార్థులు 26 వేల మంది బెస్ట్ అవైలబుల్ స్కీం కింద ప్రైవేటు పాఠశాలలో చదువుతూ హాస్టల్‌లో ఉంటున్నారని, గత రెండు సంవత్సరాలుగా డబ్బులు రావడం లేదని వివరించారు. గత రెండు ఏళ్లుగా రాష్ట్ర మొత్తంగా 180 కోట్లు బకాయిలు ఉన్నాయని, ఫలితంగా విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందడం లేదని ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.తక్షణమే నిధులు విడుదల చేసేలా చూడాలని కోరారు.

## క్లాస్ మెంట్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు బహుమతుల ప్రధానం



**వెల్దండ మేజర్ న్యూస్ :** బాలల వారోత్సవాల సందర్భంగా క్లాస్మేట్ క్లబ్ ఆధ్వర్యంలో ఇటీవల మండల స్థాయిలో పలు పాఠశాలలో. నిర్వహించిన పలు పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు మంగళవారం. మోడల్ స్కూల్ లో ఏర్పాటుచేసిన సమావేశంలో.ఆ పాఠశాల ప్రిన్సిపల్ శ్రీధర్. క్లాస్ మెంట్ క్లబ్ సభ్యులు రాఘవేందర్ ముఖ్య అతిథులుగా హాజరై. విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. క్రీడల ద్వారా స్నేహ సంబంధాలు మెరుగుపడతాయని. వారు అన్నారు. ఈ కార్యక్రమంలో పి ఈ టి రవీందర్. మల్లేష్ ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కోర్టుకు హాజరైన తెలంగాణ ఉద్యమకారులు



**పాలమూరు మేజర్ న్యూస్:** ప్రత్యేక తెలంగాణ సాధన ఉద్యమంలో భాగంగా సకలజనుల సమ్మెలో పాల్గొని అక్రమ కేసులకు గురైన తెలంగాణ ఉద్యమకారులు మంగళవారం కోర్టుకు హాజరయ్యారు. ఉద్యమకారుల తరఫున న్యాయవాది వినోద్ కుమార్ కోర్టులో వాదించగా డిసెంబర్ 18 తేదీకి కేసు వాయిదా వేసినట్టు ఉద్యమకారులు తెలిపారు.కోర్టుకు హాజరైన వారిలో తెలంగాణ నాన్-గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ చంద్రనాయక్, చంద్రకళ, శివ లీల, శివ రత్నమ్మ, పుష్పావతి, విశ్రాంత ఉద్యోగులు చంద్రకాంత్ రెడ్డి, రాములు, బాలరాజు, ర్జియుద్దీన్ ,లక్ష్మయ్య డేవిడ్ పాల్గొన్నారు.

## డిసెంబర్ 3న దివ్యాంగులకు : క్రీడా పోటీలు

**గద్వాల ప్రతినిధి, మేజర్‌న్యూస్:** డిసెంబర్3 న అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం పురస్కరించుకొని దివ్యాంగులకు గద్వాల జిల్లాలోని ఇండోర్ స్టేడియం చింతలపేట లో క్రీడా పోటీలు నిర్వహించనున్నట్లు మహిళా శిశు దివ్యాంగుల వయోవృద్ధుల శాఖ అధికారి సుధారాణి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ క్రీడా పోటీలు ఈనెల 22న ఉదయం 9:00 గంటలకు దివ్యాంగుల జూనియర్స్ (10-17 సం.) బాల బాలికలు, సీనియర్ (18-35 సం.) స్త్రీ పురుషులకు వేరువేరుగా ఆటల పోటీలు నిర్వహిస్తున్నట్లు మరియు పోటీలో పాల్గొనే దివ్యాంగులు పుట్టిన తేదీ నిర్ధారణ ధ్రువీకరణ కోసం ఏదైనా ఒక ఐడి కార్డు, ఆధార్, సదరం స్టడీ సర్టిఫికెట్ తీసుకొని రావాలని తెలిపారు. పరుగు పందెంలో పాల్గొనేవారు ఎవరి ట్రై సైకిల్ వారే తెచ్చుకోవాలని తెలిపారు. జిల్లాలోని శారీరక, అంధ, బధిర, మానసిక దివ్యాంగులు, మరియు దివ్యాంగుల సంఘం నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా ఆమె కోరారు.

# ప్రజల దృష్టి మరల్చేందుకే లగచర్ల పై ప్రభుత్వ రాద్ధాంతం

### - ప్రజా పాలన కాదు నిరంకుశ పాలన - బిజెపి లీగల్ సెల్ కన్వీనర్ నందు నామాజీ



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** ప్రజల దృష్టి మరలచెందుకే ప్రభుత్వం లగచర్ల రాద్ధాంతం సృష్టించిందని నారాయణ పేట జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ నందు నామాజి ఒక ప్రకటనలోవిమర్శించారు.రాష్ట్రంలో నడుస్తున్నది ప్రజా పాలన కాదని ప్రజా వంచన పాలన అనిపేర్కొన్నారు.ఏమి సాధించారని ప్రజా పాలన ఉత్సవాలు జరుపుతారని ప్రశ్నించారు. లగచర్ల సంఘ టనలో పాలమూరు ఎంపి డికె. అరుణ,మల్కాజిగిరి ఎంపి ఈ టల రాజేంద ర్ ,బిజెపి పక్షనేత మహేశ్వర్ రెడ్డి,బిజెపి రాష్ట్ర క్రమశిక్షణ సంఘం సభ్యుడు నాగురావు నామా జీ ఇతర నాయకు లను లగచర్ల పర్యటన సందర్భంగా అరెస్ట్ చేయడం ప్రభుత్వ నాటకంలో భాగ మేనని అన్నారు. బీజేపీ నాయకులను పోలీసులు అరెస్టు చేయడం సిగ్గుచేటనీ అన్నారు. పార్లమెంటు ఎన్ని కల సమయంలో ఓట్లకోసం కొడంగల్ నియోజ కవర్గంలో మండలానికి 2,3 సమావే శాలు నిర్వహించిన ముఖ్య మంత్రి మరి ఈరోజు ఎందుకు మౌనంగా ఉన్నారో స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు లగచర్లలో భూమి సేకరణ కోసం అధికారులు వెళ్లిన సమయంలో ఏమి జరిగిందో జ్యూడిషియల్ విచారణ జరిపించాలని, అలాగే అక్కడి రైతులతో స్వయంగా ముఖ్యమంత్రి చర్చించి వారి అనుమానాలు నివృత్తి చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ఇదే రకంగా అక్రమ అరెస్టులతో ప్రతిపక్షాలను అడ్డుకున్న కేసీఆర్ గతి ఏమైందో ఒక్కసారి రేవంత్ రెడ్డి ఆలోచించాలని లేదంటే మీకు అదే గతి పడుతుందనీ హెచ్చరించారు. కాగా ఏ ఒక్క హామీ అమలు చేయకుండా విజయోత్సవాలు జరుపుకోవడం సిగ్గు చేటని విమర్శించారు.

## వరి కొయ్యలను పొలంలో కాలిస్తే జరిగే నష్టాల పై వీడియో కాన్ఫరెన్స్



**ఐజ మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా ఐజ పట్టణంలోని రైతు వేదికలో రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్ లో తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రైతులను ఉద్దేశించి అధికారులతో మాట్లాడారు. ప్రస్తుతం వానాకాలంలో వేసిన వరి మరియు పత్తి పంటలను రైతులు పంట కోసిన తర్వాత మిగిలిన కొయ్యలను, పత్తి కట్టెలను ఎట్టి పరిస్థితుల్లో పొలంలో తగలబెట్టకుండా తిరిగి వాటిని నేలలో కలియ దుండడం ద్వారా భూసారాన్ని పరిరక్షించుకోవడమే కాకుండా వాతావరణ కాలుష్యం వాయు కాలుష్యం నేల కాలుష్యం నీటి కాలుష్యం లాంటి నష్టం జరగకుండా భావితరాలకు మంచి పర్యావరణాన్ని మనం అందించిన వారమవుతామని తర్వాత పొలంలో వేసే పంట మంచిగా పంట చేతికి వస్తుందని అన్నారు. ఈ సమావేశంకి ముఖ్యఅతిథిగా హాజరైన డాక్టర్ సిహెచ్ ప్రవీణ్ కుమార్ శాస్త్రవేత్త వ్యవసాయ ఆర్థిక పరిశోధన కేంద్రం విశాఖపట్నం వారు వారి విలువైన సూచనలు ఇచ్చారు. ఐజ మండలంలో ఈ వానాకాలంలో చిరుధాన్యాలు అయిన కొర్ర పంటను 284 ఎకరాల్లో సాగు చేయడం ఆ సాగు చేసిన రైతులతో ముఖాముఖి లో ముచ్చటించారు. ఈ కుర్ర సాగులో సాగు చేసిన సామాజిక ఆర్థిక పరిస్థితులు అలాగే కుర్ర బంటులో పెట్టిన పెట్టుబడి దిగుబడి మరియు నికర ఆదాయము మరియు మార్కెటింగ్ సౌకర్యాలు ప్రాసెసింగ్ సౌకర్యాలు అన్నింటి గుండా ఒక నివేదిక తయారుచేసి భారత ప్రభుత్వానికి సమర్పిస్తామన్నారు. ఈ కార్యక్రమానికి మండల వ్యవసాయ అధికారి కే జనార్ధన్ ఉద్యాన శాఖ అధికారి మహేష్ కుమార్ అలాగే ఐజ మండలంలోని వ్యవసాయ విస్తరణ అధికారులు రైతులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ కార్మిక సంఘాల పై ఆంక్షలు ఎత్తివేసి ఎన్నికలు జరపాలి

### - సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ కురుమూర్తి



**పాలమూరు మేజర్ న్యూస్:** ఆర్టీసీ కార్మిక సంఘాలపై ఉన్న ఆంక్షలును వెంటనే ఎత్తివేసి ఎన్నికలు నిర్వహించాలని సిఐటి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ కురుమూర్తి డిమాండ్ చేశారు. మంగళవారం మహబూబ్ నగర్ ఆర్ఎం కార్యాలయం ముందు చేపట్టిన ధర్నాలో మాట్లాడారు. ప్రజా సమయంలో కార్మికులకు సంఘాలు పెట్టుకునే హక్కు ఉందన్నారు. గత పాలకులు, ఆర్టీసీ యాజమాన్యం ఆర్టీసీ కార్మిక సంఘాలపై ఆంక్షలు విధించి కార్మిక హక్కులను అణచివేసిందని విమర్శించారు ఇప్పటికైనా ఆర్టీసీ యాజమాన్యం, ప్రభుత్వం పునర్ ఆలోచన చేసి ఆర్టీసీలో కార్మిక సంఘాలకు తక్షణమే గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించాలన్నారు. ఆర్టీసీలో కార్మిక సంఘాల భాగస్వామ్యం కల్పించాలని, సామాజిక భద్రత పథకాలు పిఎఫ్, ఎస్ ఆర్ బి ఎస్ , ఎస్ బి టి ట్రస్టులకు కార్మిక సంఘాల ప్రతినిధుల భాగస్వామ్యంతో బోర్డ్ ఆఫ్ ట్రస్టుల కు కార్మిక సంఘాల ప్రతిల భాగస్వామ్యం తో బోర్డ్ ఆఫ్ ట్రస్టీలను నియమించాలని ఆర్టీసీ అసిస్టెంట్ మేనేజర్ పర్సనల్ మేనేజర్ (ఏఎంపీ) జయరాజుకు వినతి పత్రం ఇచ్చారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా కోశాధికారి బి చంద్రకాంత్, టౌన్ కన్వీనర్ రాజ్ కుమార్, కెవిపిఎస్ నాయకులు ఆది విష్ణువర్ధన్ పాల్గొన్నారు.

## కించపరచినట్లు మాట్లాడితే ఊరుకోం : కాంగ్రెస్ మండల అధ్యక్షులు కత్తెర కృష్ణయ్య యాదవ్



**రాజాపూర్, మేజర్ న్యూస్:** కొందరు బీఆర్ఎస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీ నాయకులను కించపరిచినట్టు మాట్లాడుతున్నారని.. అలాంటివి వెనక్కి తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ రాజాపూర్ మండల అధ్యక్షులు కత్తెర కృష్ణ యాదవ్ అన్నారు. మంగళవారం రాజాపూర్ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. మండలంకు చెందిన కొందరు టిఆర్ఎస్ పార్టీ నాయకులు తమ పార్టీ నాయకులను ఊర్లలో తిరగనివ్వము అని అనడం సమంజసం కాదన్నారు. పార్టీ నాయకులపై వ్యక్తిగత దూషణలు చేయడం సరైనది కాదని, అలాంటివి పునరావృతం కాకుండా చూసుకోవాలని వారు ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ నాయకులకు కత్తెర కృష్ణయ్య యాదవ్ హితవు పలికారు. అంతకుముందు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పోలేపల్లి యాదయ్య, గంగాపురం కృష్ణయ్య గౌడ్ మాట్లాడుతూ లగచర్ల ఘటనలో చట్టం తన పని తాను చేసుకుంటూ పోతుందని భారత రాష్ట్ర సమితికి చెందిన నాయకులు విమర్శలు చేయడం సరైనది కాదని అన్నారు.

## ఎన్నికల హామీలు నెరవేర్చాలి : బి.ఆర్.ఎస్.యువ నాయకులు అశోక్



**వెల్దండ మేజర్ న్యూస్ :** ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు నెరవేర్చాలని బి.ఆర్.ఎస్ యువ నాయకులు అశోక్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ. లగచర్ల గ్రామంలో ఫార్మసిటీ కోసం రైతుల నుండి అక్రమంగా భూములు తీసుకుని అడ్డు వచ్చిన వారిని అరెస్టు చేసి జైల్లోకి పంపడమేనా ప్రజా పాలన అంటే అని ఆయన అన్నారు. జైల్లకు పంపిన రైతులను బేషరతుగా విడుదల చేయాలని ఆయన అన్నారు. గత ఎన్నికల్లో ఇచ్చిన 6 గ్యారంటీలు అబద్ధాలేనని ప్రజలను మోసం చేసి గెలిచిన నాయకులు చిత్తశుద్ధి ఉంటే అభివృద్ధి చేసి చూపించాలని ఆయన అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చాలని ఆయన అన్నారు సమావేశంలో. మీసాల రాజు. జంగయ్య. గంగాధర్. నారాయణ. రాములు తదితరులు ఉన్నారు.

**డాక్యుమెంట్లు పోయినవి**

రహీమున్నీసా బేగం భర్త మహ్మద్ నిరంజన్ వయస్సు 45 వృత్తి కూలి, మహబూబ్‌నగర్ నివాసి అయిన నేను మేనక టాకీస్ నుండి వన్‌టౌన్ చౌరస్తా వరకు ఆటోలో వెళ్తుండగా నా లింకు డాక్యుమెంట్లు **6765/2006** మరియు **4968/2016** అను డాక్యుమెంట్స్ పడిపోవడం జరిగింది. ఎవరికైనా దొరికినచో సంప్రదించగలరు. తగిన పారితోషకం ఇవ్వబడును.

ఇట్లు, **రహీమున్నీసా బేగం**
**సెల్ 7661800452**
**మహబూబ్‌నగర్.**

## ఆకర్షనియంగా ముగ్గుల పోటీలు

### - విద్యార్థులను అభినందించిన జిల్లా గ్రంధాల సంస్థ చైర్మన్ మల్లు నరసింహారెడ్డి



**పాలమూరు మేజర్ న్యూస్:** 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా జిల్లా కేంద్రంలోని మెట్టుగడ్డ జిల్లా గ్రంథాలయ సంస్థలో మంగళవారం ఏర్పాటు చేసిన రంగోలి పోటీల్లో విద్యార్థులు పాల్గొని సంక్రాంతి పండుగ ఉట్టిపడేలా రంగురంగుల ముగ్గులు వేసిఆకట్టుకున్నారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మా రెడ్డి పోటీల్లో పాల్గొన్న విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. వారోత్సవాల్లో భాగంగా 'మహిళ దినోత్సవం నిర్వహించమని, 21వ తేదీన బహుమతి ప్రదానోత్సవం స్థానిక ఎమ్మెల్యే శ్రీనివాస్‌రెడ్డి చేతుల మీదుగా అందజేస్తామన్నారు. గ్రంథాలయ కార్యదర్శి మనోజ్ కుమార్, గ్రంథాలయ సిబ్బంది, ఆయా ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## 21న ఎస్‌జిఎఫ్ రబ్బి అండర్ 14 జిల్లా బాల బాలికల జట్లకు ఎంపికలు

**మహబూబ్ నగర్ స్పోర్ట్స్ మేజర్:** ఈనెల 21న మహబూబ్ నగర్ స్కూల్ గేమ్స్ సమైక్య ఆధ్వర్యంలో అండర్ 14 రబ్బీ బాల బాలికల జట్లకు ఎంపిక నిర్వహిస్తున్నట్లు మహబూబ్ నగర్ జిల్లా స్కూల్ గేమ్స్ నిర్వాహక కార్యదర్శి డాక్టర్ శారద తెలిపారు. ఈ ఎంపికలలో హాజరై విద్యార్థులు 01.01.2011. తర్వాత జన్మించి ఉండాలి. ఈ ఎంపికలలో హాజరై విద్యార్థులు పాఠశాల బోనఫైడ్ ఆధార్ జిరాక్స్ తో వ్యాయామ ఉపాధ్యాయుడు నిరంజన్ రావు ను సంప్రదించాలని కోరారు. మరిన్ని వివరాలకు 8 9 1 9 1 9 3 7 6 8 నెంబర్ ని సంప్రదించగలరని తెలిపారు. జిల్లా జట్టుకు ఎంపికైన క్రీడాకారులు రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ పోటీలలో పాల్గొంటారని తెలిపారు.

## పీహెచ్డీ సెల్ కోఆర్డినేటర్‌గా అసోసియేట్ ప్రొఫెసర్ డా కిషోర్ నియామకం



**మహబూబ్‌నగర్ పియు మేజర్ న్యూస్ :** పాలమూరు యూనివర్సిటీ పీహెచ్డీ సెల్ కోఆర్డినేటర్ గా సూక్ష్మ జీవ శాస్త్రం విభాగానికి చెందిన అసోసియేట్ ప్రొఫెసర్ డా కిషోర్ ను నియమిస్తూ మంగళవారం ఉత్తర్వుల ను ఉపకులపతి ఆచార్య శ్రీనివాస్ జారీ చేశారు. డా కిషోర్ గతం లో చీఫ్ వార్డెన్ గా, సంయుక్త సంచాలకులు గా, పాలకమండలి సభ్యులు గా, ప్రిన్సిపాల్ గా, విభాగాదిపతిగా ఎన్నో కీలక బాధ్యతలు నిర్వహించారు. పీహెచ్డీ సెల్ ద్వారా స్కాలర్స్ కు కోర్స్ వర్క్, తీసిస్ సమర్పణ, ప్లేగారిజం మొదలగు విషయాలలో ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని వీసీ శ్రీనివాస్ అన్నారు. రిజిస్ట్రార్ ఆచార్య చెన్నప్ప, ప్రిన్సిపాల్‌డా చంద్రకిరణ్, పలువురు అధ్యాపకులు, అధ్యాపకేతరులు, విద్యార్థులు డా కిషోర్ కు శుభాకాంక్షలు తెలియజేశారు.

## కాంగ్రెస్ పేదల ప్రభుత్వం...!

### - కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మామిడిగుట్ట శంకర్ నాయక్



**బాలానగర్ మేజర్ న్యూస్ :** పేదల ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ అని బాలనగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మామిడి గుట్ట శంకర్ నాయక్ తెలిపారు. బాలనగర్ మండలానికి చెందిన కొంతమందికీ సీఎంఆర్ రిలీఫ్ ఫండ్ చెక్కులు మంజూరు అయ్యాయని, సంబంధిత లబ్ధిదారులకు మంగళవారం సీఎం రిలీఫ్ ఫండ్ అందజేయడం జరిగిందని తెలిపారు. పేదల ప్రభుత్వంలో జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి నాయకత్వంలో అర్హులైన అందరికీ సంక్షేమ పలలు అందుతున్నాయని అన్నారు. రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం పురోగతిస్తుందని అన్నారు. ప్రజల ప్రభుత్వానికి ప్రజల మద్దతు ఎల్లవేళలా ఉండాలని ఆయన ఆకాంక్షించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గిరిజనుల సత్త ఏమిటో చూపిస్తామని స్పష్టం చేశారు.

# సిరి ఆసుపత్రిలో ఎక్స్‌క్లూజివ్ సూపర్ స్పెషాలిటీ సేవలు

### - చిన్న పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ రాఘవేంద్ర కుమార్



**పాలమూరు మేజర్‌న్యూస్:** పిల్లల్లో వచ్చే జబ్బులు, ఆరోగ్య సమస్యలు సీజనల్ వ్యాధులకు తమ ఆసుపత్రిలో ఎక్స్ క్లూజివ్ సూపర్ స్పెషాలిటీ సేవలు అందుబాటులో ఉన్నాయని చిన్నపిల్లల ప్రత్యేక వైద్య నిపుణులు డాక్టర్ రాఘవేంద్ర కుమార్ పేర్కొన్నారు. 2014లో సిరి చిన్నపిల్లల ఆసుపత్రిని ఏర్పాటుచేశారు. నాణ్యతతో కూడిన వైద్య సేవలు అందిస్తూ గుర్తింపు తెచ్చుకుంటూ ప్రజల ఆధారాభిమానాలు చూరగొంటున్నారు. పిల్లలకు వచ్చే జబ్బులు, తల్లి దండ్రులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పదేళ్ల వైద్య సేవల అనుభవాన్ని సూర్య దినపత్రిక ప్రతినిధికి ఇచ్చిన ఇంటర్వూలో పంచుకున్నారు.

**సూర్య దినపత్రిక :** కుటుంబ నేపథ్యం, చదువు వివరాలు చెప్పండి



**డాక్టర్ రాఘవేంద్ర కుమార్:** మహబూబ్‌నగర్ పట్టణంలోనే పుట్టి పెరిగాను. అమ్మ బాలమణి గృహిణి, నాన్న డిసిసిబి రిటైర్డ్ ఉద్యోగి. తల్లిదండ్రుల ప్రోత్సాహంతో స్థానిక చైతన్య సెంట్రల్ స్కూల్లో 10వ తరగతి 1998లో పూర్తి చేశాను. ఒంగోలు ఎస్.ఎస్.ఎన్ కాలేజీలో ఇంటర్, స్థానిక ఎస్వీఎస్ మెడికల్ కాలేజీలో ఎంబిబిఎస్, ఆ తర్వాత 2012 -14 మధ్య పిడియాట్రిక్ పీజీతో పాటు బోస్టన్ యూనివర్సిటీ పీజీ పీఎన్ పూర్తి చేశాను.

**సూర్య :** సిరి ఆసుపత్రిలో అందిస్తున్న వైద్య సేవల వివరాలు తెలపండి.

**డాక్టర్ రాఘవేంద్ర కుమార్ :** పిల్లలకు వైద్యం చేయడంలో అనుభవం కోసం ఇతర ఆసుపత్రిలో కొంత కాలం పని చేశాను. 2014 ఏడాదిలో సిరి ఆసుపత్రిని ఏర్పాటు చేశాము. వైద్య రంగంలో వస్తున్న మార్పులు దృష్టిలో ఉంచుకొని ప్రస్తుతం సొంత భవనంలోనే పీడీ యాట్రిక్ ఎక్స్ క్లూజివ్ సూపర్ స్పెషాలిటీ, ఓపి సేవలు అందిస్తున్నాం. నాతోపాటు మరో ఆరుగురు వైద్యులు, 25 బెడ్లు, 40 మంది పైగా సిబ్బంది ఉన్నారు.సాధారణ ఫీజులతో హైదరాబాద్ కార్పొరేట్ ఆస్పత్రుల స్థాయిలో లెవెల్- 2 సేవలు 24 గంటలు అందిస్తున్నాము. ఉమ్మడి జిల్లాతో పాటు కర్ణాటక సరిహద్దు ప్రాంతం నుంచి తమ ఆసుపత్రిలో చికిత్సలకోసం ప్రజలు రావడం సంతోషంగా ఉంది.

**సూర్య :** పిల్లలకు వచ్చే జబ్బులు ఏమి? ఏ సందర్భంలో వైద్యుల్ని సంప్రదించాలి.

**డాక్టర్ రాఘవేంద్ర కుమార్ :** వాతావరణంలో వచ్చే మార్పులు పిల్లలపై చాలా ప్రభావం చూపుతాయి. వర్షాకాలం న్యూమోనియా, చలికాలం డెంగ్యూ,మలేరియా, టైఫాయిడ్ వంటివి ఎక్కువగా వస్తుంటాయి. న్యూట్రిషన్ లోపం వల్ల రక్తహీనత, జింక్ ఫుడ్ ఇవ్వడంతో లావు అవుతుంటారు. పిల్లలకి ఇచ్చే ఆహారంలో జాగ్రత్త పాటించకపోతే విటమిన్ లోపం తీవ్రంగా ఉంటుంది. పిల్లలకు ఉదయం సాయంత్రం ఎండ తగలకపోవడం వల్ల ఈ మధ్యలో అత్యధిక మంది పిల్లలకు విటమిన్ -డి లోపం ఎక్కువగా కనబడుతుంది. మధుమేహం, థైరాయిడ్, హార్మోన్ల సమస్యలు, కిడ్నీ సమస్యలు, అన్ని రకాల చిన్నపిల్లల సర్జరీ సేవలు ఉన్నాయి. వైద్యులను సంప్రదించడం వల్లనే ఏ సమస్య ఉందనేది తెలుస్తుంది.

**సూర్య :** పిల్లల విషయంలో తల్లిదండ్రులకు మీరిచ్చే సూచనలు

**డాక్టర్ రాఘవేంద్ర కుమార్ :** దగ్గు, జలుబు, జ్వరం ఉంటే రెండు రోజులు మించక ముందే వైద్యులను సంప్రదించాలి. డాక్టర్ సలహా లేకుండా యాంటీబయటిక్ వాడొద్దు.స్వంత వైద్యం చేయొద్దు. డాక్టర్ ను సంప్రదించకుండా మందులు కొనొద్దు. పసరికలు వస్తే డాక్టర్ వద్దకే వెళ్ళాలి.సమస్య మోతాదు చూసి వైద్యం చేసే అవకాశం ఉంటుంది.శుభ్రత చాలా ప్రధానం. పిల్లలను రద్దీఉన్న ప్రాంతాలకు తీసుకెళ్తే ఇన్ఫెక్షన్ వస్తుంది. పాము, తేలు, కుక్క కాటుకు నాటు వైద్యం చేయించొద్దు. 2 ఏళ్ల లోపు పిల్లలకు మొబైల్ ఫోన్లు ఎట్టి పరిస్థితిలో ఇవ్వద్దు. ఇది చాలా ప్రమాదం.

**సూర్య :** వైద్య వృత్తి అనుభవాలు, ఇతర సేవా కార్యక్రమాలు తెలపండి.

**డాక్టర్ రాఘవేంద్ర కుమార్:** వైద్య వృత్తి అత్యంత బాధ్యతాయుతమైనది. పదేళ్ల కాలంలో వేలమంది పిల్లలకు వైద్యం అందించాము. పిల్లలకు వైద్య సేవ చేయడం గొప్ప అవకాశం. పిల్లలు ఆరోగ్యంగా ఉంటే ఆరోగ్యకరమైన సమాజం తయారవుతుంది. సామాజిక బాధ్యతగా మాకు ఉన్న అవకాశాన్ని బట్టి గ్రామీణ ప్రాంతాల్లోని తాండాలు, గ్రామాలు,పల్లెలతో పాటు అనాధాశ్రమాలలోని పిల్లలకు వైద్య శిబిరం నిర్వహించి ఉచితంగా మందులు ఇస్తున్నాము.

## విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి : మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి



**మక్తల్ మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర ఖో ఖో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కృష్ణమూర్తి ఆదేశాల మండల పరిధిలోని కర్ని గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పిడి బి. రూప ఇంచార్జ్ ఆధ్వర్యంలోఈ నెల 13 నుండి 22 వరకు పది రోజులపాటు జరుగుతున్న తెలంగాణ 43వ జాతీయ జూనియర్ బాలబాలికల ఖో ఖో శిక్షణ శిబిరాన్ని మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి సందర్శించి, తెలంగాణ ఖో ఖో జాతీయ బాలబాలికల జట్ల క్రీడాకారులను, క్రీడాకారిణులను పరిచయం చేసుకొని, అభినందిస్తూ, ఆయన మాట్లాడుతూ... చదువుతోపాటు క్రీడల్లో రాణిస్తే బంగారు భవిష్యత్తు ఉంటుందని, స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగాలు పొందాలని, క్రీడల వలన అనేక లాభాలు ఉంటాయని ,మానసిక ఉల్లాసము, సమాజంలో గౌరవం, శారీరక దృఢత్వము జ్ఞాపక శక్తి పెరుగుతుందని,జాతీయస్థాయిలో మీరు రాణించి తెలంగాణ కీర్తి ప్రతిష్టను పెంచాలని, మారుమూల గ్రామమైన కర్నిలో జాతీయస్థాయి ఖో ఖో శిక్షణా శిబిరాన్ని నిర్వహిస్తున్న పాఠశాల పీడీ,బి.రూపను అభినందిస్తూ ఒక మహిళ ధైర్యం చేసి ఈ గ్రామంలో జాతీయస్థాయి ఖో ఖో శిక్షణ శిబిరాన్ని ఏర్పాటు చేయడము అభినందనీయమని ఆయన తెలిపారు. మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పి .నరసింహ గౌడ్ మాట్లాడుతూ క్రీడాకారులకు క్రీడలకు నా వంతు పూర్తి సహకారం అందిస్తానని వారు జాతీయస్థాయిలో రాణించాలని ఆయన తెలిపారు.రాష్ట్ర ఖో ఖో అకాడమీ కోచులు రంజిత్, సతీష్ మాట్లాడుతూ ఈ శిక్షణా శిబిరంలో జాతీయస్థాయి 20 మంది బాలికలు ,20 మంది బాలురు మెరుగైన శిక్షణ పొందుతున్నారని, వీరు ఈనెల 25 నుండి 29 వరకు ఉత్తర ప్రదేశ్ మీరట్ లో జరుగు జాతీయ స్థాయి క్రీడల్లో పాల్గొంటారని,శిబిరానికి ఖర్చు దాదాపు రెండు లక్షల 50 వేలు ఖర్చు అవుతుందని దాతలు ముందుకొచ్చి ఆర్థిక సహకారాన్ని అందించాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో ఖో ఖో జిల్లా ఉపాధ్యక్షుడు బి.గోపాలం, పాఠశాల జిహెచ్ఎం వెంకటయ్య గౌడ్, ,ఎక్స్ ఎంపీటీసీ మారుతి గౌడ్, నారాయణరెడ్డి, భాస్కర్ రెడ్డి, ఎక్స్ ఎంపీటీసీ రంగప్ప, గంగాధర్, మాజీ సర్పంచ్ వసంత గౌడ్ , లక్ష్మణ్ గౌడ్, వెంకట్ రాములు గౌడ్, శ్రీకాంత్ గౌడ్, సత్యం గౌడ్, ఆది లింగప్ప, వాకిటి వెంకటేష్ ,సంతోష్, హెూటల్ నరసింహ,గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు,క్రీడాకారులు పాల్గొన్నారు.

## హైకోర్టు ఫారెస్ట్ డెవలప్ మెంట్ కార్పోరేషన్ స్టాండింగ్ కౌన్సిల్ గా విజయభాస్కర్ రెడ్డి నియామకం



**ఆత్మకూర్, మేజర్ న్యూస్ :** ఆత్మకూర్ జూనియర్ సివిల్ కోర్టు కు అరుదైన గౌరవం దక్కింది. తెలంగాణ రాష్ట్ర హైకోర్టులో ఫారెస్ట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌కు స్టాండింగ్ కౌన్సెల్‌గా ఆత్మకూర్ వాసి, సీనియర్ న్యాయవాది వై.విజయభాస్కర్ రెడ్డి నియామకమయ్యారు. ఈ మేరకు మంగళవారం ప్రభుత్వ న్యాయ, శాసనసభ వ్యవహారాల ముఖ్యకార్యదర్శి ఆర్.తిరుపతి ఉత్తర్వులు జారీ చేశారు. తెలంగాణ ఫారెస్ట్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ బోర్డ్‌కు స్టాండింగ్ కౌన్సెల్‌గా మూడేళ్లపాటు విజయ భాస్కర్ రెడ్డి పదవి బాధ్యతలు స్వీకరించనున్నట్లు ఉత్తర్వులో సూచించారు. తెలంగాణ రాష్ట్ర అడ్వకేట్ జనరల్ ఎ.సుదర్శన్ రెడ్డి సూచనల మేరకు హైకోర్టు ఫారెస్ట్ కౌన్సిల్ గా నియమించబడ్డానని, ఈ అరుదైన గౌరవం ఆత్మకూర్ కోర్టు కు దక్కడం అత్యంత సంతోషకర పరిణామమని విజయ భాస్కర్ రెడ్డి ఈ సందర్భంగా తెలిపారు. ఇదిలా ఉండగా హైకోర్టు ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ బోర్డు స్టాండింగ్ కౌన్సిల్ గా విజయ భాస్కర్ రెడ్డి నియామకం పట్ల ఆత్మకూర్ బార్ అసోసియేషన్ సీనియర్ న్యాయవాది వై తిప్పారెడ్డి, రామేశ్వర్ రెడ్డి, అశోక్ కుమార్ రావు, జీకే రాములు ముక్తేశ్వర్, రవీందర్ రెడ్డి, ఎ.విజయ్ కుమార్ లు హర్షం వ్యక్తం చేశారు.

## నేడు కురుమూర్తి స్వామి ఆలయానికి హరీష్ రావు రాక



**చిన్నచింతకుంట, మేజర్‌న్యూస్:** మండలంలోని అమ్మాపూర్ సమీపాన కాంచన గుహలో వెలసిన శ్రీ కురుమూర్తి స్వామి దర్శనానికి మాజీమంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే పి హరీష్ రావు రానున్నట్లు బి ఆర్ ఎస్ మండల అధ్యక్షులు కోట రాము మంగళవారం తెలిపారు.హరీష్ రావు తో పాటు మాజీ మంత్రులు శ్రీనివాస్ గౌడ్, నిరంజన్ రెడ్డి, ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి ,జిల్లాలోని వివిధ నియోజకవర్గాలకు చెందిన మాజీ ఎమ్మెల్యేలు దర్శనానికి రానున్నట్లు ఆయన తెలిపారు. నియోజకవర్గంలోని పార్టీ శ్రేణులు, ముఖ్య నాయకులు అధిక సంఖ్యలో హాజరుకావాలని ఆయన కోరారు.

## 21న సాఫ్ట్ బాల్ సబ్ జూనియర్ జిల్లా బాలుర జట్టుకు ఎంపిక

**మహబూబ్‌నగర్ స్పోర్ట్స్ మేజర్ న్యూస్ :** ఈనెల 22వ తేదీ నుండి 24వ తేదీ వరకు మసాయిపేట్ మెదక్ జిల్లాలో జరిగే తెలంగాణ రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ సాఫ్ట్ బాల్ బాలుర ఛాంపియన్షిప్ పోటీలలో పాల్గొనేటకు ఈనెల 21న మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని స్టేడియం మైదానంలో జిల్లా సబ్ జూనియర్ సాఫ్ట్ బాల్ బాలుర జట్టుకు ఎంపికలు నిర్వహిస్తున్నట్లు జిల్లా సాఫ్ట్ బాల్ శిక్షకుడు మహమ్మద్ సాదిక్ తెలిపారు. ఈ ఎంపికలలో పాల్గొనే క్రీడాకారులు 01.01.2010. తర్వాత జన్మించిన వారు అర్హతలు. ఎంపికలకు హాజరై క్రీడాకారులు ఆధార్ కార్డుతో ఉదయం 10 గంటలకు జిల్లా సాఫ్ట్ బాల్ శిక్షకుడు మహమ్మద్ సాదిక్‌ని నివేదించాలని ఆకాంక్షించారు మరిన్ని వివరాలకు 8897378248 నెంబర్ ను సంప్రదించాలని కోరారు.

## 22న గుండె వ్యాధుల వైద్య శిబిరం

### - జిల్లా వైద్యశాఖ అధికారి సిద్ధప్ప

**గద్వాల ప్రతినిధి మేజర్ న్యూస్:** ఈనెల 22వ తేదీ (శుక్రవారం) ఉచిత చిన్నపిల్లల గుండె వ్యాధుల వైద్య శిబిరము నిర్వహించనున్నట్లు జిల్లా వైద్యశాఖ అధికారి సిద్ధప్ప ఒక ప్రకటనలో తెలిపారు. హృదయ ఫౌండేషన్ హైదరాబాద్ వారు గద్వాల పట్టణంలోని దూద్ దవాఖానా (కేశమ్మ మెమోరియల్ ఆసుపత్రి) లో నిర్వహించబడుతుందని, ఈ శిబిరము నేషనల్ మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ వారి సౌజన్యంతో ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ ఆరోగ్య శిబిరంలో 0-16 సంవత్సరాల పిల్లలకు గుండె సంబంధ పరీక్షలు నిర్వహించబడును అవసరమైన వారికి 2డి ఈకో పరీక్షలు ఉచితంగా చేస్తారన్నారు. సదవకాశాన్ని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ సిద్దప్ప పేర్కొన్నారు. ఇతర వివరాలకు ఫోన్ నెంబరు 9121276741 పద్మాకర్ రావు ను సంప్రదించాలన్నారు.

## భక్తి శ్రద్ధలతో గాయత్రీదేవి సామూహిక హెూమం



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** పట్టణం లోని సుభాష్ రోడ్ లో గల సద్గురు అవధూత నరసింహ స్వామి వారి 133వ ఆరాధన మహెూత్సవాలలో భాగంగా మంగళవారం మఠం కమిటి సభ్యుల ఆధ్వర్యంలో వేద పండితుల మంత్రో చ్చారాణాలతో గురు గాయత్రిదేవీ సామూహిక హెూమం భక్తి శ్రద్ధలతో నిర్వహించారు.అలాగే రుద్రాభిషేకం, సామూహిక కుంకుమార్చన, నైవేద్యం, మహా మంగళ హారతి నిర్వహించారు. మధ్యాహ్నం 12గంటలకు అన్నప్రాసద వితరణ నిర్వహించారు. కార్యక్రమంలో మఠం కమిటీ సభ్యులు మహిళలు భక్తులు పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ప్రతిభా పోటీలు



**అలంపూర్ మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో 'బాలోత్సవం పిల్లల పండుగ' కార్యక్ర మంలో భాగంగా విద్యార్థిని విద్యార్థులకు ప్రతిభా పోటీలు నిర్వహిస్తున్నారు.అలంపూర్ మండల స్థాయిలో పోటీలు కొనసాగుతున్నాయి. మొదటి రోజు చిత్రలేఖనం పోటీలను ప్రభుత్వ ఉన్నత పాఠశాల న్యూ ప్లాట్స్ లో మంగళవారం నిర్వహించారు. 56 మంది విద్యార్థులు చిత్రలేఖనం పోటీలో పాల్గొన్నారు .ఈ సందర్భంగా ఎంఈఓ అశోక్ కుమార్ మాట్లాడుతూ... విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను, ఆలోచన విధానాన్ని పెంచేందుకు ప్రతిభా పోటీలు ఉపయోగపడతాయని అన్నారు. ఒక సన్నివేశాన్ని లేదా ఒక అంశాన్ని ఆలోచించి పేపర్‌లో దృశ్య రూపంలోకి తీసుకువచ్చే నైపుణ్యం చిత్రలేఖనం ద్వారాఉపయోగపడు తుందన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజారెడ్డి, చిన్న మద్దిలేటి, సాయి ప్రసాద్, గుప్తా, దీప, మౌనిక, భరత్, పార్వతమ్మ, రాజశేఖర్ లక్ష్మీకాంత్, సోమన్న ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు అలీ అక్బర్,ఆశన్న తదితరులు పాల్గొన్నారు. 20వ తేదీ వ్యాసరచన పోటీలు, 21వ తేదీ ఉపన్యాస పోటీలు, 22వ తేదీ పాటల పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

## చెట్టు మీద నుంచి కిందపడి వ్యక్తి మృతి

**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండల కేంద్రంలో ప్రమాదవశాత్తు చెట్టు మీద నుంచి కింద పడి మృతి చెందిన సంఘటన మంగళవారం నాడు చోటు చేసుకున్నది బంధువులు తెలిపిన వివరాల మేరకు గ్రామానికి చెందిన కోరమోని లక్ష్మయ్య (60) అనే వ్యక్తి మధ్యాహ్నం ఇంటి సమీపంలో ఉన్న చింత చెట్టు ఎక్కి చింతకాయలు కోస్తుండగా ప్రమాదవశాత్తు కిందపడ్డాడు అయితే ఇది ఎవరు గమనించలేదు కొంత సమయానికి ఇంటి పక్క యువకుడు వచ్చి లక్ష్మయ్య కింద అడ్డ విషయాన్ని కుటుంబ సభ్యులకు తెలియపరచడంతో అతనిని ఆసుపత్రికి తరలించగా మార్గమధ్యంలోనే మృతి చెందడంతో తిరిగి ఇంటికి తీసుకొచ్చినట్లు బంధువులుతెలిపారు.

# శ్రీశ్రీశ్రీ భూతనాథ అయ్యప్ప అన్నప్రసాద క్షేత్రాని సందర్శించిన వ్యాసాశ్రమ పీఠాధిశ్వరులు

**- పంచాంద్రియాలను అదుపులో ఉంచుకోని జ్ఞాన జ్యోతి వికసింపచేయాలి**

**- భగవన్నామస్మరణతో మానవ జన్మ సఫలాకృతం చేసుకోవాలి**

**- వ్యాసాశ్రమ పీఠాధిశ్వరులు శ్రీ పరిపూర్ణనందగిరి స్వామి**






**కొత్తకోట మేజర న్యూస్:** కొత్తకోట మున్సిపల్ పట్టణ కేంద్రంలోని 44 జాతీయ రహదారిపై నెలకొన్న శ్రీశ్రీశ్రీ భూతనాథ అయ్యప్ప అన్నప్రసాద క్షేత్రాని మంగళవారం ఏర్వేడు వ్యాసాశ్రమ పీఠాధిశ్వరులు శ్రీ పరిపూర్ణనం దగిరి స్వాములు సందర్శించారు. సోమవారం హైదరాబాదులో జరిగిన కోటి దీపోత్సవంలో పాల్గొన్న పరిపూర్ణనందగిరి స్వాములు తిరుగు ప్రయాణంలో అయ్యప్ప అన్నప్రసాద క్షేత్రంలో విశ్రాంతి తీసుకునేందుకు ఆశీనులైరు. అందుకు అయ్యప్ప సేవా సమితి బృందం స్వామివారిని ఘనంగా స్వాగతం పలుకుతూ పూలమాలలతో సత్కరించి ఆశీర్వచనాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా శ్రీ పరిపూర్ణనందగిరి స్వాములు అయ్యప్ప సేవ సమితి కమిటీ సభ్యులు ఉద్దేశించి మాట్లాడుతూ భగవన్నామస్మరణతో మానవ జన్మ సఫలాకృతం చేసుకోవడానికి భగవంతుడు మనిషి జన్మ ఇచ్చాడని అదియే ఉత్తమమైందన్నారు. ప్రతి ఒక్కరు పంచాంద్రియాలను అదుపులో ఉంచుకోని దివ్య దృష్టితో జ్ఞాన జ్యోతి వికసింప చేసుకుంటూ సన్మార్గంలో నడవాలన్నారు. చెడుకు దూరంగా మంచికి దగ్గరగా ఉండాలని సృష్టిలో ఏది తమ సొంతం కాదని.. నీది నాది అనే ఉద్దేశంతో కాకుండా మన అందరిదీ అనే భావనతో ముందుకెళుతూ జీవితం పరిపూర్ణం చేసుకోవాలన్నారు. చెడు చేసిన వారికి మంచి చేయడంలోనే మన సద్గుణాలు అగుపిస్తాయన్నారు. ఏకో మూకుడై జన్మించిన జీవికి భవబాంధవ్యాలతో బంధం ఏర్పడి ఆస్తు పాస్తులపై ఆశ పేరా వంటి వాటితో తనను తాను మరిచి అనారోగ్యాల పాలవుతూ దుఃఖిస్తారన్నారు. కావున ప్రతి మనిషి భక్తితో భగవంతుని పూజిస్తూ తమ జన్మ సార్థకం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీగిరి పీఠాధిపతి శివానంద స్వామి, భూతనాథ అయ్యప్ప అన్నదాన సేవా సమితి కమిటీ సభ్యులు గురు స్వామి నాగరాజు, గోపి స్వామి, లింగేష్, కిషోర్ శెట్టి , సుధాకర్ రెడ్డి, సత్యం సాగర్, లక్ష్మీనారాయణ యాదవ్, వైయస్ రాజశేఖర్, అడ్వకేట్ రాములు యాదవ్ , మహా మండల శివ స్వాములు శేఖర్ రెడ్డి , దాసరి సురేష్, సురేందర్ రెడ్డి, దాసరి శివ, దాసరి సాయి అయ్యప్ప సేవాసమితి కమిటీ సభ్యులు , అయ్యప్ప శివ దీక్ష స్వాముల బృందం పాల్గొన్నారు.

# శ్రీ కురుమూర్తి స్వామి ఆశీస్సులతో ప్రజలు సుభిక్షంగా ఉండాలి

**- స్వామివారిని దర్శించుకున్న బిజెపి రాష్ట్ర కోశాధికారి శాంతి కుమార్**





**చిన్నచింతకుంట, మేజర్‌న్యూస్:** పల్లె ప్రజల ఆాధ్య దైవం శ్రీ కురుమూర్తి స్వామి ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలందరూ సుభిక్షంగా జీవించాలని వేడుకున్నట్లు బిజెపి రాష్ట్ర కోశాధికారి శాంతి కుమార్ తెలిపారు. మంగళవారం శ్రీ కురు మూర్తి స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు శాలువాతో సత్కరించి ఆశీర్వచనలు ఇచ్చారు . జాతర మైదానంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ పల్లె ప్రజల ఆరాధ్యుడు శ్రీ కురుమూర్తి స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా స్వామివారి దర్శించుకోవడం పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నానని అని తెలిపారు.జాతర మైదానంలో భక్తులకు మరిన్ని సౌకర్యాలు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు ఆయన తెలిపారు.ఇలాంటి బ్రహ్మోత్సవాలలోనే హిందూ సంస్కృతి, సంప్రదాయాలు, సనాతన ధర్మం విరాజిల్లుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.బిజెపి దేశ అభివృద్ధి లక్ష్యంతో పనిచేస్తుందని ,స్థానిక ఎన్నికల్లో గెలుపోటములను సమాన దృష్టితో చూస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యాలను ఎండగడుతూ, ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తుందన్నారు.వికసిత్ భారత్ లక్ష్యంగా పనిచేస్తున్న మోడీకి అన్ని విధాలుగా దేశ ప్రజలు అండగా నిలవాలని ఆయన కోరారు.ఆయన వెంట బిజెపి నేతలు నంబిరాజు, కందూరు రమేష్, గొడుగు అంజనేయులు ,గొల్ల ఆంజనేయులు, మహేష్ తదితరులు ఉన్నారు.

# వైభవంగా వాసవి మాత ఆలయంలో కార్తీక లక్ష దీపోత్సవం



**మక్తల్ మేజర్ న్యూస్ :** పట్టణ కేంద్రంలో వెలిసిన వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో కార్తీకమాసం పురస్కరించుకొని ప్రతిరోజు ఆలయంలో కార్తీక దీపాలు వెలిగిస్తున్నారు,అందులో భాగంగా సోమవారం వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో ఆకాశ దీపము, లక్ష దీపోత్సవం, జ్వాలా తోరణం అంగరంగ వైభవంగా నిర్వహించారు,ప్రతిరోజు ఆలయంలో జ్యోతిర్లింగాల దర్శనం, ఆలయ ప్రాంగణం మొత్తం రంగు రంగుల ముగ్గులతో, శివుని ఆకారంలో ముగ్గు అందరిని అలరించింది, ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కొత్త శ్రీనివాస్ గుప్తా, కట్టా సురేష్, మనసాని వెంకటేష్, బోరీసెట్టీ భాస్కర్, మహిళా సంఘం అధ్యక్షురాలు మనసాని సరళ , జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు కొత్త మీరబాయ్, కొత్త విజయలక్ష్మి , కట్ట ఉషారాణి, బోరిసెట్టి పద్మ,సుజాత ,పల్లవి, రేఖ, సుష్మ, ప్రసన్న, జ్యోతి, త్రివేణి, ఆర్యవైశ్య సంఘం ఆర్యవైశ్య మహిళా సంఘం ఆర్యవైశ్య యువజన సంఘం వాసవి వనిత క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# విజయోత్సవాలు,సాంస్కృతిక కార్యక్రమాలను విజయవంతం చేయాలి : జిల్లా కలెక్టర్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** రాష్ట్రంలోప్రజా పాలన ఏడాది పూర్తయినసందర్భంగానారాయణపేట జిల్లా కేంద్రం లోని అంజనా గార్డెన్స్ లో 20 వ తేదీ సాయంత్రం 5 గంటలకు ప్రజా పాలన విజయో త్సవా లు నిర్వహిస్తున్నట్లు విజయవంతం చేయాలనీ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ కోరారు ఇందులో భాగంగా సంగీత నాటక అకాడమీ చైర్ పర్సన్ ఆద్వర్యం లో ప్రతిష్టా త్మకంగా అమలు చేస్తున్నసంక్షేమ పథకాల పై రూపొం దించినసంగీత,నాటక,నృత్య, స్కిట్ నుప్రదర్శించనున్నారని ఆమె చెప్పారు.ఈ కార్యక్ర మంలో జిల్లా కు చెందిన ప్రజా ప్రతినిధులు పాల్గొంటా రని కలెక్టర్ తెలిపారు. ఈ మేరకు జిల్లా కలెక్టరేట్ లోని వీసీ హాల్ లో కలెక్టర్ సిక్తా పట్నాయక్, జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్,తో కలిసి సన్నాహక సమావేశం ఏర్పా టు చేసి కార్యక్రమ ఏర్పాట్లపై సమీక్షించారు. ప్రజాపాలన ప్రజా విజయోత్సవాలు ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు.అంజనా గార్డెన్స్‌లో వేది క,సౌండ్ అండ్ లైటింగ్, కళాకారులకు బస, భోజన వసతి ఏర్పాటు చేయాలని, కార్యక్రమానికి అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా ఏర్పాట్లు చేయాలని సంబం ధిత అధికారులను ఆదేశిం చారుతెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు ఈ నెల19 నుంచి డిసెంబర్ 7వరకు ప్రజాపాలన కళా యాత్ర చేపట్టాలని ప్రభుత్వం సంకల్పించిందన్నారు. ప్రతి రోజూ జిల్లాలో 3 గ్రామాల్లో ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారంటీలు,ఏడాది కాలం లో అమలు చేసిన సంక్షేమ పథకాలపై తెలంగాణ సాంస్కృతిక కళాకారులు ప్రచారం నిర్వహిస్తారని తెలి పారు. మండలం, గ్రామాల్లో కళాకారులు పర్యటించే సమయంలోఎం.పి.డి. ఓ.లు,ఎం.పి. ఓ లు,పంచా యతీ కార్యదర్శుల ద్వారా ఏర్పాట్లు చేయాలని డి.పి. ఓ ను ఆదేశించారు.ఈ సమావేశంలో కలెక్టరేట్ ఏవో జయసుధ, డీ.పి.అర్. ఓ ఎంఏ రషీద్, డి.అర్.డీ ఓ మొగులప్ప, డీఎస్పీ నల్లపు లింగయ్య, డిపిఓ కృష్ణ, సిపిఓ యోగానంద్,డి ఈ ఓ అబ్దుల్ ఘని, డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ సౌభాగ్య లక్ష్మి, డి, జి సి డి ఓ పద్మ నళిని, తదితరులు పాల్గొన్నారు.

## బాధితులకు సెల్ ఫోన్ల అప్పగింత



**అమరచింత, మేజర్ న్యూస్:** అమరచింత మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో మంగళవారం సెల్ ఫోన్లను పోగొట్టుకున్న బాధితులకు ఎస్సై బి. సురేష్ అందజేశారు. ఈ సందర్భంగా ఎస్సై సురేష్ మాట్లాడుతూ ఇప్పటివరకు పోలీస్ స్టేషన్లో సెల్ ఫోన్లు పోగొట్టుకున్న 103 మంది ఫిర్యాదులు చేశారని తెలిపారు. గత నెల కిందట 40 మంది బాధితులకు పోగొట్టుకున్న సెల్ఫోనులను అందజేయడం జరిగిందని తెలిపారు. సిజిఐఆర్ పోర్టల్ ద్వారా పోలీస్ స్టేషన్లో బాధితులు ఫిర్యాదు చేసిన నేపథ్యంలో పోలీసు బృందం పోగొట్టుకున్న సెల్ ఫోన్ల వివరాలను సీఈఐఆర్ ద్వారా ట్రెస్ సెల్ ఫోన్లను గుర్తించి బాధితులకు అందజేయడం జరిగిందని తెలిపారు. మళ్లీ 11 సెల్ ఫోన్లను వివరాలను తెలుసుకొని బాధితులకు మంగళవారం నాడు అందజేయడం జరిగిందని తెలిపారు. ఇప్పటివరకు 51 సెల్ఫోన్లను బాధితులకు అప్పగించడం జరిగిందని తెలిపారు. సెల్ఫోన్లను జాగ్రత్తగా ఉంచుకోవాలని బాధితులకు ఎస్సై సురేష్ సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కానిస్టేబుల్ అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీ ఎస్సీ ఎస్టీ కులాల సమస్య లను ప్రభుత్వం పరిష్కరించాలి అని తహసిల్దార్ కు వినతి



**గోపాలపేట మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్రంలో 90 శాతం బీసీ ఎస్సీ ఎస్టీ కులాలకు చెందిన వాళ్లు ఉన్నారని వాళ్ళ సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని తాసిల్దార్ తిలక్ రెడ్డికి డిఎస్పి ఆధ్వర్యంలో వినతిపత్రాన్ని అందజేశారు ప్రభుత్వం వెంటనే విద్య వైద్య ం భూమి ఉపాధి ఇల్లు సమస్యలను పరిష్కరించాలని డిఎస్పి నాయకులు కోరారు ఈ ఐదు సమస్యలకు పూలే అంబేద్కర్ సాహు మహారాజ్ కాన్సీరామ్ పేర్లు పెట్టి పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో డి ఎస్పీ జిల్లా నాయకులు మన్యం లక్ష్మణ్ మండల కార్యదర్శి రాములు కోశాధికారి కిరణ్ నాయకులు రాములు కోటేశ్వర్ తారక్ తదితరులున్నారు.

## సీసీ కెమెరాల పై అవగాహన



**అమరచింత, మేజర్ న్యూస్:** సీసీ కెమెరాల ఏర్పాటు ప్రాముఖ్యతపై అమరచింత మండల మండల పరిధిలోని కిష్టం పల్లిలో మంగళవారం ఎస్సై సురేష్ అవగాహన కల్పించారు. కిష్టం పల్లి లోని గ్రామపంచాయతీ ఆవరణలో జరిగిన అవగాహన సదస్సులో ఆయన సురేష్ పాల్గొని గ్రామస్తులను ఉద్దేశించి మాట్లాడారు. నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు ఎంతగానో దోహదపడతాయని అన్నారు. ప్రతి ఒక్కరు సీసీ కెమెర్ల ఏర్పాటుకు సహకరించాలని కోరారు. శాంతి భద్రతల పరిరక్షణలో ప్రజలు భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సదస్సులో గ్రామస్తులు శ్రీనివాసులు, కురుమన్న, కురుమారెడ్డి, హరీష్, మల్లారెడ్డి తదితరులున్నారు.

## ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేయాలి మండల విద్యాధికారి పి, మురళీకృష్ణ



**చిన్న చింతకుంట మేజర్ న్యూస్ :** ఉపాధ్యాయులు తమ బాధ్యతలను విస్మరించకుండా పనిచేస్తూ ప్రభుత్వ పాఠశాలలో బలోపేతం చేసేందుకు కృషి చేయాలని మండల విద్యాధికారి పి, మురళీకృష్ణ సూచించారు మండల పరిధిలోని పర్దిపూర్ గ్రామంలోని మండల ప్రాథమికోన్నత పాఠశాలలో మంగళవారం మండల విద్యాధికారి పి మురళీకృష్ణ ముఖ్య అతిథిగా హాజరై పాఠశాల విద్యార్థులకు టై, బెల్టు, గుర్తింపు కార్డులు ,పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలో ఉపాధ్యాయులు విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించి విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు కృషి చేయాలన్నారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు సి ఆర్ పి విజయసింహ విద్యార్థులు పాల్గొన్నారు.

## గీతా జయంతి సందర్భంగా 24న భగవద్గీత శ్లోకాల పోటీ

నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ : గీతా జయంతి సందర్భంగా ఈ నెల 24న ఆదివారం శ్రీ సరస్వతి శిశువు మందిర్ సింగర్ బెస్ పాఠశాలలో ఉదయం పది గంటలకు భగవద్గీత శ్లోక కంఠస్థ పోటీలు నిర్వహిస్తున్నట్లు వివెచ్‌పి పట్టణ అధ్యక్షుడునర్సింహులు,ఉపాధ్యక్షుడు శివకుమార్,కార్యదర్శి ప్రవీన్ కుదుదాస్ ఒకప్రకటనలో తెలిపారు.ఈ పోటీల్లో నారాయణపేట పట్టణ, మండలానికి చెందిన విద్యార్థిని విద్యార్థులు. ప్రాథమిక మధ్యమిక ఉన్నత పాఠశాల కళాశాల కళాశాల స్థాయిలో కంఠస్థ పోటీలు నిర్వహించబడుతాయని తెలిపారు.ఈ పోటీల్లో పాల్గొని హిందూ జాగృతి నింపి పోటీలను విజయవంతం చేయాలని కోరారు.

## ముదిరాజ్‌ల డిమాండ్లను తక్షణమే నెరవేర్చాలి -ముదిరాజ్ వాల్ పోస్టర్ ఆవిష్కరణ



**నారాయణ పేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** చేపలు పట్టే వృత్తిలో జీవిస్తున్న ముదిరాజ్ కులస్తుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం నెరవేర్చాలని ముదిరాజ్ జిల్లా అధ్యక్షుడు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సరఫ్ నాగరాజు మిర్చి వెంకటయ్య మత్స్య శాఖ జిల్లా అధ్యక్షుడు కాంత్ కోణంగేరి జనార్దన్ ముదిరాజ్‌లు మంగళవారం లైన్స్ క్లబ్‌లో వివిధడిమండ్స్‌తో కూడిన వాలు పోస్టర్స్ ను ఆవిష్కరించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ముదిరాజ్ లకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలన్నారు అదేవిదంగా ముదిరాజ్ లను బీసీ డీ నుండి బీసీ ఏ లోకి మార్చి రాజకీయ పరంగా ముదిరాజులకు సముచిత స్థానం కల్పించాలన్నారు ప్రతి మండల కేంద్రానికి ఒక ముదిరాజ్ కార్యాలయాన్ని ఇస్తామన్ని హామీ ఇచ్చారు తక్షణమే అది అమలు చేయాలన్నారు 82 శాతం ముదిరాజ్‌లున్న మత్స్యకార సొసైటీల్లో తమకు ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేశారు సామాజిక, ఆర్థిక, రాజకీయంగా ముదిరాజ్‌లు మరింత అభివృద్ధి చెందాలన్నారు. కార్యక్రమంలో మిర్చి వెంకటయ్య మారుతి నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ నిషేధిత గుట్కా ప్యాకెట్ల పట్టివేత



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** జిల్లా కేంద్రంలోని ఎండి. యూసఫ్ కి చెందిన స్టార్ కిరాణా షాప్ లో 13,700 రూపాయల విలువ గల ప్రభుత్వ నిషేధిత అంబర్, జర్ద గుట్కా ప్యాకెట్లను టాస్క్ ఫోర్స్, నారాయణపేట పోలీసులు సంయుక్తంగా దాడులు నిర్వహించి గుట్కా ప్యాకెట్లను పట్టుకుని పోలీస్ స్టేషన్కు తరలించి ఎండి యూసుఫ్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై వెంకటేశ్వర్లు తెలిపారు. నారాయణపేట పోలీస్ స్టేషన్ పరిధిలో అక్రమంగా ప్రభుత్వ నిషేధిత గుట్కా ప్యాకెట్లను నిల్వ ఉంచిన, అమ్మిన, రవాణా చేసిన అట్టి వ్యక్తులపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్ఐ హెచ్చరించారు.

## అప్పుల బాధ తాళలేక ఉరేసుకొని వ్యక్తి ఆత్మహత్య



**లింగాల (బల్మూర్),మేజర్ న్యూస్:** బల్మూరు మండల పరిధిలోని అనంతవరం గ్రామంలో అప్పుల బాధ తాళలేక ఒక వ్యక్తి చెట్టుకు ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన మంగళవారం జరిగింది. ఎస్సై రమాదేవి తెలిపిన వివరాల ప్రకారం అనంతవరం గ్రామానికి చెందిన బాలస్వామి (57) విపరీతమైన అప్పులు చేసి వాటిని తీర్చలేక తీవ్రమన స్థాపానికి తెలిపారు గురైనట్లు తెలిపారు. అప్పుల బాధ భరించలేక బాలస్వామి అనంతవరం గ్రామ శివారులోని చెరువు కట్ట దగ్గర వేప చెట్టుకు తాడుతో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిపారు. మృతుని భార్య వెంకటమ్మ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## ఈ నెల 21న ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలు

**దామరగిద్ద మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో ఈ నెల 21న గురువారం నాడు ప్రజా పాలన ఒక సంవత్సరం పూర్తయిన సందర్భంగా ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలు జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశాల మేరకు వివిధ గ్రామాలలో ఏర్పాటు చేస్తున్న సాంస్కృతిక ప్రదర్శన, సంగీతం, నృత్యం, మరియు ఆట, పాట, నాటక ప్రదర్శనలు ఉదయం 9:00 గం,ల నుండి 10:30.వరకు గడి మున్కన్ పల్లిలో, అలాగే ఉదయం 11:00 గం నుండి మధ్యాహ్నం 12:30 గం వరకు దామరగిద్దలో అదేవిధంగా మధ్యాహ్నం 1:00గంల నుండి 2:30 గంల వరకు కానుకుర్తిలో ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారంటీలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు మండల ఎంపిడిఓ సాయి లక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు.

## కోస్గి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ను సన్మంచిన మద్దూరు నాయకులు



**మద్దూరు మేజర్ న్యూస్ :** ఉమ్మడి మద్దూరు మండల కేంద్రానికి చెందిన వివిద పార్టీ నాయకులు మంగళవారం మద్దూరు లో ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి అభినందలు తెలిపారు అనంతరం శాలువాతో సన్మానించారు, ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ గిరి ప్రసాద్ రెడ్డి,మద్దూరు మండల నాయకులు బుగ్గప్ప , రాఘవేంద్ర చౌబిన్, విఠల్ రఘు ఖహిమ్, తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మీయ అనురాగాలను పంచేది స్నేహమే...



**కోస్గిమేజర్ న్యూస్:** ఆత్మీయ అనురాగాలను పంచేది స్నేహమేన, ఆప్యాయతలను బంధాలను పంచుతూ స్నేహంలోని మాధుర్యాన్ని ఆస్వాదించాలని రిటైర్డ్ ఉపాధ్యాయులు తుంకి నరసయ్య, నర్సింలు అన్నారు. మంగళవారం పంచాక్షరి జరిగిన పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో పాల్గొని మాట్లాడారు.33 సంవత్సరాల క్రితం విద్యను చదివిన విద్యార్థులంతా ఒకచోటకు చేరి ఆత్మీయ అనురాగాలను గుర్తుచేసుకొని, బాల్య స్మృతులను నెమరు వేసుకున్నారు.1990-91 బ్యాచ్ కు చెందిన సుమారు 100 మంది విద్యార్థులు ఒక చోట ఒక చేరి గత స్మృతులను గుర్తుకు చేసుకొని గురువులను ఘనంగా సన్మానించుకున్నారు. ఈ సందర్భంగా అనుభవాలను పంచుకుంటూ ఒకరికొకరు అభినందనలు తెలుపుకున్నారు. కార్యక్రమాన్ని నడిపిన మిత్రులు కుడుముల వెంకట్ రాములు, పొన్నం వెంకట్ రాములు, కూర నరసింహులు, బీడీల చంద్రశేఖర్ లను శాలువాలతో సన్మానించి గత స్మృతులకు సాక్షిగా నిలిచిన మిత్రులందరికీ ధన్యవాదాలు తెలిపారు. అనంతరం పాటలతో ఆనంద పరవశంతో బాల్యాన్ని గుర్తు చేసుకుంటూ, తమ మధ్య లేని మిత్రుల కుటుంబాలను స్వాములు చేస్తూ వారితో ఉన్న అనుభవాలను పంచుకున్నారు.

## చెక్ పోస్ట్ వద్ద అప్రమత్తంగా ఉండాలి : సిఐ శివశంకర్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** చెక్ పోస్టుల వద్ద పోలీసులు అప్రమత్తంగా ఉండాలనీ సి ఐ శివశంకర్ ఆదేశించారు మంగళవారంపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని జలాల్పూర్ చెక్ పోస్ట్ ను సిఐ శివశంకర్ ఎస్సై వెంకటేశ్వర్లు ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు.ఖరీఫ్ కొనుగోలులో వరి ధాన్యాన్ని కర్ణాటక రాష్ట్రం నుండి తెలంగాణ రాష్ట్రానికి, నారాయణపేట జిల్లాలోకి రాకుండా నివారించేందుకు నారాయణపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని జలాల్పూర్ చెక్ పోస్ట్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. కర్ణాటక రాష్ట్రం నుండి జిల్లా కేంద్రానికి వరి ధాన్యం రాకుండా పకడ్బందీగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. చెక్పోస్టు దగ్గరే ఉండి పోలీస్ అధికారులు, సిబ్బంది, రెవెన్యూ అధికారి అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. చెక్పోస్ట్ వద్ద ప్రతి వాహనా నీ క్షుణ్ణంగా తనిఖీ చేయాలని వాహనాలకు సంబంధించిన నెంబర్లను రికార్డులో నమోదు చేయాలని సూచించారు. చెక్ పోస్ట్ దగ్గర ఏమైనా సమస్యలు ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. 24ి7 డ్యూటీలో ఉండే పోలీస్ అధికారులు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఎలాంటి ఇబ్బందులు ఉన్న వెంటనే తమకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై వెంకటేశ్వర్లు, పోలీసులు, రెవెన్యూ అధికారి, తదితరులు ఉన్నారు.

## ఘనంగా ఝాన్సీ లక్ష్మీబాయి జయంతి వేడుకలు



**కొత్తకోట మేజర్ న్యూస్ :** ఝాన్సీ లక్ష్మీబాయి స్వాతంత్ర్య పోరాట ప్రతిమ ప్రతి మహిళకు ఆదర్శప్రాయమన్ని మాజీ సర్పంచ్ గాదంరాణి పరమేష్ అన్నారు. మండల పరిధిలోని కనిమెట్ట గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ఝాన్సీ లక్ష్మీబాయి జయంతి వేడుకలను పురస్కరించుకొని విద్యార్థులకు ఉపన్యాస, వ్యాసరచన, చిత్రలేఖనంపోటీలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ గాదం రాని పరమేష్ మాట్లాడుతూ భారతదేశ చరిత్రలో గర్వించ తగ్గ స్ఫూర్తిదాయకమైన మహిళ ఝాన్సీ లక్ష్మీ బాయ్ ఆంగ్లేయుల పాలనకు వ్యతిరేకంగా పోరాడిన మొదటి స్వతంత్ర సమరంలో ప్రముఖ పాత్ర పోషించిందన్నారు. నేడు సమాజంలో విద్యార్థినిలు మహిళలు ఆమె స్ఫూర్తిదాయకంగా ఇందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గాదం రాణి పరమేష్, ప్రధానోపాధ్యాయులు లక్ష్మయ్య, వార్డు సభ్యులు, సురేష్ ఉపాధ్యాయులు బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

### ఏబీవీపీ ఆధ్వర్యంలో ఝాన్సీ లక్ష్మి భాయ్ జయంతి వేడుకలు



**రాజాపూర్, మేజర్ న్యూస్ :** రాజాపూర్ మండలంలోని కేజీబివి హాస్టల్లో ఏబీవీపీ ఆధ్వర్యంలో వీరనారి ఝాన్సీ లక్ష్మి భాయ్ 196 వ జయంతి వేడుకలు మంగళవారం నిర్వహించడం జరిగింది. పాఠశాల ప్రధాన చార్యులు పావని గారు ఝాన్సీ రాణి చిత్ర పటానికి పువ్వుల మాల వేశారు . ఏబీవీపీ నాయకులు మాట్లాడుతూ ఒక్క పక్క ధీరత్వం ,మరొక పక్క మాతృత్వం తో, స్వరాజ్యం కోసం పోరాడిన స్వతంత్ర్య సమరయోదురాలు, ధైర్యం పరక్రమనికి మారుపేరై, వీపులో కుమరున్ని కట్టుకొని చేతిలో ఖడ్గం పట్టి, దేశంలోనే మొట్టమొదటి సారిగా మహిళా సమూహన్ని తాయారు చేసి, భారత మాత ధాస్య శృంకాలను తెంచడానికి తెల్ల దొరలపై తిరుగుబాటు చేసి గ్వాలియర్ యుద్ధంలో చివరి రక్తపు బొట్టు వరకూ పోరాడి వీర మరణం పొందిన వీర వనిత "ఝాన్సీ లక్ష్మి బాయ్ అని మీకు మేము అండగా ఎల్లవేళలా ఎల్లప్పుడూ ఏలాంటి ఇబ్బందులకు గురి అయినా ఎల్లపుడు ఎల్లవేళలా విద్యార్థి పరిషత్ అండగా ఉంటది అని ప్రసంగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో %ఖ+ఎదీ% ఉపాధ్యాయులు, అదేవిధంగా ఏబీవీపీ నాయకులు హన్మంగళ బాల్ రాజ్ మండల్ కన్వీనర్ రాఘవేందర్, సాయికుమార్ ,మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

### ఎబీవీపీ ఆధ్వర్యంలో ఝాన్సీ రాణి లక్ష్మీబాయి జయంతి వేడుకలు




**ఐజ మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలోనీ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఝాన్సీ రాణిలక్ష్మీబాయి జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి విద్యార్థిలతో కేక్ కట్ చేయించి ఘనంగా వేడుకలు నిర్వహించారు. అనంతరం ఏబీవీపీ వారు మాట్లాడుతూ ఝాన్సీ లక్ష్మీబాయి రాణి స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థినిలు ధైర్యం లేని జీవితంలో వచ్చే ఆటుపోటులను ఎదుర్కొని వారి విద్యలో రాణిస్తూ తల్లిదండ్రులకు బాసటగా నిలవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు పాల్గొన్నారు.

### శ్రీ కురుమయ్య స్వామి మమ్ములను సల్లగా చూడవయ్యా..!
### దాసంగాలతో స్వామికి మొక్కులు



**చిన్న చింతకుంట, మేజర్ న్యూస్ :** శ్రీ కురుమూర్తి స్వామి బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా కొనసాగుతున్నాయి. మంగళవారం స్వామివారి దర్శనానికి జిల్లా నలుమూలల నుంచే కాకుండా పల్లె ప్రాంతాల నుంచి భక్తులు భారీగా తరలివచ్చారు.కొండ దిగువ నుంచి స్వామి వారి సన్నిధి వరకు ప్రధాన మెట్లపై క్యూలైన్లలో నిలుచుని స్వామివారిని దర్శించుకున్నారు.కొండ దిగువన ముఖద్వారం వద్ద భక్తులు కార్తీకదీపం వెలిగించి కురుమయ్యను..సల్లగా చూడవయ్యా అంటూ వేడుకున్నారు. కొండ దిగువన దాసంగాలతో స్వామివారికి నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.జాతర మైదానంలో యాత్రికుల కొనుగోళ్లతో దుకాణ సముదాయాలు సందడిగా మారాయి. జాతరలో కాల్చిన మాంసానికి చాలా ప్రత్యేకత ఉంటుంది.పట్టణ ప్రాంతాల నుంచి కాల్చిన మాంసాన్ని రుచి చూసేందుకు మాంసం ప్రియులు ప్రత్యేకంగా తరలివస్తారు.జాతరలో సుమారు 40 మాంసం దుకాణాలు వెలిశాయి. జాతర ప్రాంగణంలోని పారిశుద్ధ్య పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి పంచాయతీ కార్మికులతో చెత్తాచెదారాన్ని తొలగించి బ్లీచింగ్ పౌడర్ చల్లుతున్నారు. ఎలాంటి అంటురోగాలు ప్రబలకుండా ఎప్పటికప్పుడు చెత్తను తొలగిస్తున్నట్లు దేవస్థానం చైర్మన్ గౌని గోవర్ధన్ రెడ్డి తెలిపారు.

## ఆర్టీసీలో ప్రజాస్వామ్యాన్ని నెలకొల్పాలి...కార్మిక హక్కులను కాపాడాలి

**- ఆర్టీసీ డిపో ముందు నిరసన చేపట్టిన సిఐటియు**




**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** ఆర్టిసి కార్మికుల పట్ల రాష్ట్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా ఆర్టీసీలో ప్రజాస్వామ్యాన్ని నెలకొల్పాలని సంఘం గుర్తింపు ఎన్నికలు నిర్వహించాలని మంగళవారం రోజు సిఐటియు ఆధ్వర్యంలో నారాయణపేట ఆర్టిసి డిపో ముందు ప్లే కార్డ్స్ లతో నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు వెంకట్రామిరెడ్డి సిఐటియు జిల్లా కార్యదర్శి బాల్ రామ్ మాట్లాడుతూ ప్రజా పాలన అంటున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆర్టీసీలో తక్షణమే గుర్తింపు సంఘం ఎన్నికల నిర్వహించాలని డిమాండ్ చేశారు. గతంలో కెసిఆర్ పరిపాలన కార్మికుల ప్రజాస్వామ్యపు హక్కులను కాల రాశారని కార్మికుల న్యాయమైన ఉద్యమంపై ఉక్కు పాదం మోపారని విమర్శించారు. అయితే నిరంకుశ కెసిఆర్ పాలన అంతమై కాంగ్రెస్ అధికారంలోకి వస్తే కార్మికుల హక్కులు కాపాడబడతాయని అనుకునప్పటికిని గత టీఆర్ఎస్ ప్రభుత్వ విధానాలనే అమలు చేస్తున్నారని విమర్శించారు . నిరంకుశ పాలనాతో నియంతలా వ్యవహారించే పాలకుడైనా ఎవ్వరైనా ఓటమి నీ మూటకట్టుకోనీ తిరుగడమేనన్నారు. రేవంత్ రెడ్డి పరిపాలన ఏడాది పూర్తిచేసుకుంటున్న సందర్భంగా జరుగుతున్నా ప్రజా పాలన విజయోత్సవ సభలకు అర్థం లేదని అన్నారు. ఇప్పటికైనా ఆర్టీసీ కార్మికుల పని భారాన్ని తగ్గించాలని, కార్మికులపై వేధింపులు ఆపాలి, క్రెడిట్ కో ఆపరేటివ్ సొసైటీకి ఎన్నికలు నిర్వహించాలి, బస్సుల సంఖ్యను పెంచాలని,పి ఎఫ్, ఎస్ ఆర్ బి ఎస్, ఎస్ బి ట్రస్ట్ లకు కార్మిక సంఘాల భాగస్వామ్యంతో బోర్డు ఆఫ్ ట్రస్ట్ ను ఏర్పాటు చేయాలన్నారు. ఈ నిరసనలో నాయకులు బొమ్మన్‌పాడ్ బలరాం,నాగప్ప,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ ఉద్యమ గొంతుక రాచాలా జన్మదిన వేడుకలు




**- పార్టీలకతీతంగా హాజరైన అభిమానులు శ్రేయోభిలాషులు**

**- రాచాలా జన్మదిన సందర్భంగా రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు**

**- చీమల దండువలె కదిలిన అభిమానులు నాయకులు**

**మదనాపురం మేజర్ న్యూస్:** బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి తెలంగాణ ఉద్యమ గొంతుక బీసీల ముద్దుబిడ్డ రాచాల యుగేందర్ గౌడ్ జన్మదిన వేడుకలకు ఉమ్మడి పాలమూరు జిల్లాలో నుండి నలమూలల చీమలదండు వలె కొత్తకోట బి పి ఆర్ గార్డెన్స్ కు చేరుకొని రా చాలా జన్మదిన వేడుకలలో పార్టీలకతీతంగా నాయకులు పాల్గొన్నారు. వివిధ మండలాల నాయకులు మాట్లాడుతూ ప్రజా సమస్యలపై అనునిత్యం పోరాడే నాయకుడు రా చాలా అని అన్నారు. పేదవారికి కష్టం వస్తే తనకు వచ్చిన కష్టంగా భావించి అన్నా అని పిలిస్తే చాలు పేదోడి సమస్య పరిష్కరించే వరకు మడమ తిప్పని నాయకుడు రాచాలని వారు ఉన్నారు. రెడ్ క్రాస్ ఆధ్వర్యంలోపెద్ద ఎత్తున యువకులు, నాయకులు రక్తదానం చేశారు.తదనంతరం వివిధ పార్టీలకు అతీతంగా రాచాలను నాయకులు పూలమాలలతో,శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమం లో మహిళలు,అభిమానులు, నాయకులుపెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పేటను మాదకద్రవ్యాలు లేని జిల్లాగా మార్చాలి




**- జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్.**

**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** జిల్లాలో మాదకద్రవ్యాల నిషేధాన్ని పగడ్బందీగా అమలు చేసి నారాయణ పేట ను మాదకద్రవ్యాలు లేని జిల్లాగా మార్చాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్ లోని విసి హాల్ లో మాదకద్ర వ్యాల నిషేధం(యాంటీ నార్కోటిక్)పై ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ తో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లా డుతు జిల్లాలో గంజాయి సాగు జరగకుండా వ్యవ సాయ శాఖ అధికారులు పటిష్ట చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలోని అన్ని జూనియర్, డిగ్రీ కళాశాలలో యా%శీ%టీ డ్రగ్ కమిటీలను ఏర్పాటు చేయాలని, ఆయా కమిటీల నేతృత్వంలో మాదకద్రవ్యాల నిషేధంపై విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు. పట్టణ గ్రామీణ ప్రాంతాలలో రెగ్యులర్‌గా ఎన్ పోర్స్ మెంట్ తనిఖీలు నిర్వహించాలన్నారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో అవగాహన కార్యక్రమాలను క్రమం తప్పకుండా నిర్వహిం చాలని ఆమె సూచించారు. జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ మాట్లాడుతూ షెడ్యూల్ ప్రకార%శీ% జిల్లాలో మాదక ద్రవ్యాల నిషేధంపై అవగా హన కార్యక్రమాలు నిర్వ హించాలని తెలిపారు. అయితే జిల్లాలో మూడు డ్రగ్స్ కేసులు నమోదు కాగా వాటిలో ఒకటి మద్దూరు లో, ఇంకో రెండు ఒరిస్సా రాష్ట్రా నికి చెందిన వలస కార్మికులపై నమోదు అయినట్లు డి.ఎస్.పి నల్లపు లింగయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ బేన్ షాలం, ట్రైనీ కలెక్టర్ గరీమా నరుల, కలెక్టరేట్ ఏవో జయసుధ, డిఆర్డిఓ మొగులప్ప, డిఎంఅండ్ హెచ్ ఓ డాక్టర్ సౌభాగ్య లక్ష్మి, ఎక్సైజ్ అధికారి అశోక్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## పెన్షనర్లకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి



**- తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కలెక్టర్ మెమో రండం సమర్పణ**

**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్ :** పెన్సనర్ల అపరిష్కృత సమస్యల సాధన కోసం ప్రభుత్వ వైఖరికి నిరసన గా తెలంగాణ ఆల్ పే న్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ దశలవారి పోరాటాల పిలుపు మేరకు జిల్లా శాఖ ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా కలెక్టర్ కు మెమో రాండమ్ సమర్పించారు.ఈ మెమొరాండంలో ఎన్నికల సందర్భంగా ప్రభుత్వం ఇచ్చిన హామీలు 11 నెలలు గడుస్తున్నా మొదటి తారీఖున జీతాలు తప్ప మిగతావి పట్టించుకోవడం లేదని, దసరాకు,దీపావళి పండుగల సందర్భంగా 3 డి ఎ లు వస్తాయని,కనాసం రెండైనా వస్తాయని ఆశించిన పెన్షనర్లకు ఒక్క డి ఎ ప్రకటన రావడం, అది కూడా 17 వాయిదాల చెల్లిస్తామని పేర్కొనడంతో తీవ్ర వేదనకు గురయ్యారనీ, ప్పెన్షనర్లకు హెల్త్ కార్డ్ అన్ని కార్పొరేట్ ఆస్పత్రులలో అమలు చేయాలనీ, ప్రభుత్వం త్వరగా పి ఆర్ సి రిపోర్ట్ తెప్పించుకొని 1జూలై2023 నుండి అమలు చేయాలని, ఈ కుబేర్ లో పేరుకుపోయిన అన్ని రకాల పెండింగ్ బిల్లులను చెల్లించాలని,కమ్యూటేషన్ వాల్యూ నీ 15సం,,లకు కాకుండా12 సం, ల కే కుదించాలనీ డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో తప్రప జిల్లా అధ్యక్షులు కె.రామదాసు,జిల్లా ప్రధాన కార్యదర్శి బి.నరసింహ,జిల్లా నాయకులు ఎన్.కిష్టయ్య, జి.రాములు, బి.హన్మంతు, టీ.ఈశ్వరయ్య గౌడ్,కె.రాములు, ఇ.కె.నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర సర్వే త్వరితగతిన పూర్తి చేయాలి - జిల్లా కలెక్టర్ బి.ఎం. సంతోష్



**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కార్యక్రమాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బి.ఎం. సంతోష్ అధికారులకు ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ నందు సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వేలో భాగంగా జిల్లాలోని అన్ని మండలాల తహసీల్దార్లు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లుతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కార్యక్రమాన్ని ఈ నెల 23వ తేదీలోపు పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. సర్వేలో ఇప్పటికే ఎంత వరకు పని పూర్తయిందీ, ఇంకా ఎన్ని గృహాల జాబితా మిగిలి ఉందనే అంశంపై నివేదిక అందించాలని అధికారులను ఆదేశించారు. పెరిగిన గృహాల జాబితాను ప్రత్యేక అధికారులు పరిశీలించి, వాటి వివరాలను సక్రమంగా నమోదు చేయాలని అన్నారు. డేటా ఎంట్రీ ఆపరేటర్లను గుర్తించి,వారి పనిని సూపర్వైజర్లు పర్యవేక్షించాలని అన్నారు. అవసరమైన కంప్యూటర్లు, ట్యాబ్లు, ల్యాప్‌టాప్‌లు వంటి వసతులను ఎంపీడీవోలు, తహసీల్దార్లు సమకూర్చాలని సూచించారు.సర్వే డేటాలో ఎలాంటి పొరపాట్లు దొర్లకొండ ఒకే మెయిల్ ఐడీ ద్వారా డేటా నమోదు చేయాలని అన్నారు. డేటా ఎంట్రీ ఆపరేటర్లను సమన్వయం చేసి సర్వేను వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. సర్వేలో ఖచ్చితత్వం, వేగం పాటించి అన్ని వివరాలను సేకరించేందుకు సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. అనంతరం ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవం పోస్టరు ఆవిష్కరిచారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు లక్ష్మి నారాయణ,నర్సింగా రావు,జెడ్పీ సీఈవో కాంతమ్మ, జిల్లా పంచాయతీ అధికారి శ్యామ్ సుందర్, అన్ని మండలాల తహసిల్దార్లు,ఎంపీడిఓలు, ఎం.పి.ఓలు,మున్సిపల్ కమిషనర్లు,వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఇందిరాగాంధీ జయంతి వేడుకలు.



**వెల్దండ మేజర్ న్యూస్ :** ఇందిరా గాంధీ జయంతి వేడుకల సందర్భంగా మంగళవారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులు మోతిలాల్ నాయక్. ఆధ్వర్యంలో ఇందిరాగాంధీ. చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు. మాజీ సర్పంచ్ భూపతిరెడ్డి. పర్వత్ రెడ్డి. వెంకటయ్య గౌడ్. ఎర్ర శీను. శేఖర్ తక్కనపల్లి. శ్రీనివాస్ యాదవ్. తిరుపతి రెడ్డి. పుల్లయ్య. కిష్టాల్. బాబా. శ్రీను. వెంకటయ్య. భరత్. తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతి



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి పట్టణంలోని ఇందిరా నగర్ కమాన్ వద్ద మంగళ వారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆనంద్ కుమార్, శ్రీకాంత్ రెడ్డి, విజయ్ కుమార్ రెడ్డి, ఎజాస్, పర్వపాకుల శేఖర్, సైదులు యాదవ్, సంతు యాదవ్, నాని యాదవ్, పాండురంగారెడ్డి, కరణ్, పడకంటి వెంకటేష్, దున్న సురేష్, కాంగ్రెస్ కార్యకర్తలు, ఇందిరా నగర్ కాలనీవాసులు తదితరులు ఉన్నారు.

### ఘనంగా మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతి వేడుకలు...



**మిడ్జిల్ మేజర్ న్యూస్ :** మిడ్జిల్ మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్వర్గీయ మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మిడ్జిల్ మాజీ యం. పి.టి.సి మహమ్మద్ గౌస్ ,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు సత్యం,బంగారు, మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు వెంకటేష్ గౌడ్ ,ప్రశాంత్ రెడ్డి ,ఏ.యస్ హార్డ్వేర్ జహాంగీర్,నరసింహ,బాలయ్య,నరేందర్ రెడ్డి,భాస్కర్ ,రామ్ గౌడ్,బీరప్ప కోట్ల పర్వతాలు,నాయకులు ,కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

### దేశం అభివృద్ధికి ఎనలేని కృషి చేసిన ఇందిరమ్మ

### రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్



**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్:** భారతదేశ అభివృద్ధి కోసం మాజీ ప్రధాని ఇందిరాగాంధీ ఎంతో కృషి చేశారని రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్, టీపీసీసీ ఉపాధ్యక్షులు ఒబేదుల్లా కొత్వాల్ అన్నారు. మంగళవారం ఇందిరాగాంధీ జయంతిని పురస్కరించుకొని స్థానిక క్లాక్ టవర్ లో గల ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పార్టీ కార్యాలయంలో ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్ కుమార్ గౌడ్, వైస్ చైర్మన్ షబ్బీర్ అహ్మద్, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్,, మార్కెట్ చైర్మన్ బెక్కరి అనిత, సీనియర్ నాయకులు చంద్రకుమార్ గౌడ్, ఎన్పీ. వెంకటేశ్, డిసిసి మీడియా సెల్ కన్వీనర్ సీజే బెనహర్, నాయకులు జహీర్ అఖ్తర్, సిరాజ్ ఖాద్రీ, సాయిబాబా, గులాం జహీర్ , చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శవాది ఇందిరాగాంధీ ఆశయాలను సాధిద్దాం
## - విండో వైస్ చైర్మన్ మామిళ్ళపల్లి యాదయ్య



తెలకపల్లి మేజర్ న్యూస్ : ఆదర్శవాది బ్యాంకులను జాతీయకరణ చేసిన పేదల పెన్నిధి మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ శ్రీమతిఇందిరాగాంధీ దేశానికి అందించిన ఆశయాలను మార్గాలను సాధించుకుందామని సింగిల్ విండో వైస్ చైర్మన్ మామిళ్ళపల్లి యాదయ్య అన్నారు.ఈ కార్యక్రమంలో సింగిల్ విండో వైస్ చైర్మన్ మామిళ్ళపల్లి యాదయ్య, మండల సీనియర్ నాయకులు కొమ్ము పర్వతాలు, మాజీ సర్పంచ్ బాలా గౌడ్, కొమ్ము ఆనంద్, మహిళా కాంగ్రెస్ మామిళ్లపల్లి శారద,మెట్రో శివ, మైనార్టీ నాయకులు ఎండి ఫరీద్, ఎండి చోటే మియా, బాలస్వామి, అరుణ్ రెడ్డి, నరేందర్ రెడ్డి, ఆర్ రాములు, చరణ్ నరసింహ %=%.రాములు, చరణ్, నరసింహ, కాంగ్రెస్ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### ఐజ రైతు సంఘం ఆధ్వర్యంలో ఇందిరా గాంధీ జయంతి వేడుకలు



**ఐజ మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా ఐజ పట్టణ పరిధిలో మంగళవారం రోజున భారత దేశ మాజీ ప్రధానమంత్రి ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా రైతు సంఘం ఆధ్వర్యంలో ఆమె జయంతి వేడుకలను ఆమె చిత్రపటానికి పూలమాల వేసి కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మేకల నాగిరెడ్డి టిఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఆర్ శ్రీధర్ రైతులు పాల్గొన్నారు.

## ఇందిరా గాంధీ ఆశయాలను సాధిద్దాం



**నవాబుపేట్ మేజర్ న్యూస్ :** నవాబుపేట్ మండల పరిధిలోని యన్మన్ గండ్ల గ్రామంలో నిన్న మంగళవారం భారతదేశం ఉక్కు మహిళా మన దేశం తొలి మహిళా ప్రధాని దివంగత ఇందిరా గాంధీ జయంతినీ పురస్కరించుకొని రాష్ట్ర సేవాదళ్ సెక్రెటరీ హమీద్ మహేక్,ఆధ్వర్యంలో ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కోస్గి కాశమ్మ,మార్కెట్ డైరెక్టర్ జమ్ముక్క,కోస్గి రాజు,మండలం మైనారిటీ అధ్యక్షులు వాయిద్ జమ్ముక్క,బ్యాగరి చిన్న రాజు,బ్యాగరి నర్సిములు,మున్నూరు రాజు,కొనింటి బాలయ్య,కోస్గి వెంకటయ్య,నిరటి కేశవ్,అబ్దుల్ల,డబ్బ రాజు,కోస్గి లక్ష్మయ్య,కోస్గి శేఖర్,ఎర్ర రామస్వామి,కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

### ఘనంగా మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతి వేడుకలు.



**శ్రీరంగాపూర్ మేజర్ న్యూస్ :** శ్రీరంగాపూర్ మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తాలో మాజీ ప్రధాని, భారతరత్న ఇందిరా గాంధీ జయంతి వేడుకలు శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బి.రాములు యాదవ్ మరియు పట్టణ అధ్యక్షులు గోవింద్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీరంగపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాములు యాదవ్ శ్రీరంగాపూర్ టౌన్ అధ్యక్షుడు బి. కుమ్మరి గోవిందు, కంబలాపూర్ మాజీ ఎంపిటిసి ఎల్లస్వామి, మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు అశోక్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ శటమోని రామచంద్రి, రైతు కమిటీ అధ్యక్షుడు పి. రాముడు,పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షులు శ్రీనివాసులు, పట్టణ వైస్ ప్రసిడెంట్ రామరాజు, మాజీ వార్డ్ మెంబర్ మద్దిలేటి, మైనార్టీ మండల అధ్యక్షులు హాఫిజ్, మాజీ ఉప సర్పంచ్ మహేష్ గౌడ్, మండల సోషల్ మీడియా సోప్పరి రమేష్, మండల యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ చందు, రవి, పిల్లికండ్ల కుర్మయ్య, కృష్ణయ్య,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరాగాంధీ సేవలు చిరస్మరణీయం



**లింగాల,మేజర్ న్యూస్:** దేశంలో పేదరిక నిర్మూలన కోసం ఎనలేని కృషిచేసిన మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరాగాంధీ దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగేశ్వరరావు అన్నారు. మంగళవారం భారతదేశ తొలి మహిళా ప్రధాని భారతరత్న స్వర్గీయ ఇందిరాగాంధీ జయంతి వేడుకలను లింగాలలో ఘనంగా నిర్వహించారు. ఇందిరా గాంధీ చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు పూజారి వెంకటయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ముక్తార్,మండల మహిళా అధ్యక్షురాలు ఇందిరమ్మ,గిరిజన ఉద్యోగస్తుల సంఘం అధ్యక్షులు శంకర్ రాథోడ్, మాజీ సర్పంచ్ మల్లయ్య, సురాపూర్ తిరుపతయ్య, రాజు నాయక్, పద్మనపల్లి హాథిరామ్,గుత్తి వెంకటయ్య, హరితేజ గౌడ్,మాజీ ఎంపీటీసీ మల్లయ్య, పట్టణ మహిళా అధ్యక్షురాలు విజయలక్ష్మి , నందిని తదితర నాయకులు పాల్గొన్నారు.

### దేవరకద్ర లో ఘనంగా ఇందిరా గాంధీ జయంతి వేడుకలు



**దేవరకద్ర , మేజర్ న్యూస్ :** దేవరకద్ర మండల కేంద్రంలోని స్థానిక పాత బస్టాండ్ లో ఇందిరమ్మ కట్ట ఆవరణలో ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు అంజిల్ రెడ్డి, ఉపాధ్యక్షులు జవహర్, యూత్ అధ్యక్షులు అర్జున చారి, రాష్ట్ర మేదరి సంఘం ప్రధాన కార్యదర్శి కోన రాజశేఖర్, ముఖ్య నాయకులు కొండ గోవర్ధన్ రెడ్డి, నర్వ శ్రీనివాస్ రెడ్డి, నరసింహారెడ్డి,శేఖర్, జగన్మోహన్ రెడ్డి, రఘు, కార్యదర్శి బాల్ రాజ్, చంద్రమౌళి, గౌని రాము, నాగిరెడ్డి ,శేఖర్, ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగాస్వర్గీయ మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతి



**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండలంలో స్వర్గీయ మాజీ తొలి మహిళ ప్రధాని జయంతిని మంగళవారం నాడు కాంగ్రెస్ నాయకులు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో టౌన్ అధ్యక్షుడు శివన్న ఉపాధ్యక్షులు జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు కొంకివెంకటేష్ మండల ఉపాధ్యక్షులు సుధాకర్ రావు చంద్రశేఖర్ వెంకటయ్య వనపర్తి జిల్లా ఆర్టిఐ చైర్మన్ కొంకి రమేష్ మేస్త్రి బాలయ్య శాంతయ్య గాజుల కోదండం పార్థసారథి యాదగిరి ప్రసాద్ బాలయ్య వెంకటేష్ శ్రీనివాసులు రాములు వెంకటస్వామి చరణ్ కర్ణాకర్ శ్రీ రాములు శ్రీశైలం తదితరులున్నారు.

## ఘనంగా ఇందిరాగాంధీ 107వ జయంతి వేడుకలు



**మక్తల్ మేజర్ న్యూస్ :** పట్టణ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శాసనసభ్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి ఆదేశాల మేరకు భారతదేశ మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ ఇందిరాగాంధీ 107 వ.జయంతి పురస్కరించుకొని వారి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది, ఈ కార్యక్రమంలో బి.చంద్రకాంత్ గౌడ్ జి, లక్ష్మారెడ్డి, కట్ట సురేష్ కుమార్ గుప్తా, గొల్లపల్లి నారాయణ, కె.నాగేందర్, ఏ.రవికుమార్, కట్ట వెంకటేష్, వల్లంపల్లి లక్ష్మణ, పి.నర్సింలు, కావలి తాయప్ప, కర్రె%శీ% అంజప్ప, వాకిటి శ్యామ్, మహమ్మద్ ఫయాజ్, బహదూర్, ఓబులేష్, నరసింహ, కల్లూరి గోవర్ధన్, మెకానిక్ రాము, నయుం, శేఖర్ రెడ్డి ,అశోక్, చందాపురం లక్ష్మన్న, రాములు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ మండల పార్టీ ఆధ్వర్యంలో ఇందిరా గాంధీ జయంతి వేడుకలు



**కొత్తకోట మేజర్ న్యూస్ :** మున్సిపల్ పట్టణ కేంద్రంలోని తెలంగాణ చౌరస్తాలో భారత రత్న మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతి వేడుకలు కొత్తకోట మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నేతలు ఘనంగా నిర్వహించారు. ముందుగా నాయకులు ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లు అర్పించారు. అనంతరం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ ఇందిరమ్మ మాజీ ప్రధానిగా ఉన్న సమయంలో బ్యాంకులు జాతీయికరణ చేసి బీదలకు ఆర్థిక ఫలాలు అందేలా చేసారని.. గరిబి హఠావో నినాదంతో పేదరిక నిర్మూలకు ఎంతో కృషిచేసారని గుర్తు చేశారు. గరీబి హటావో అనే నినాదంతో,ప్రతి ఒక్కరికి ఇల్లు ఉండాలని ఉద్దేశంతో ప్రతి పెదవానికి ఇల్లు నిర్మించిందని 1968లో జాతీయ విద్యా విధానం తీసుకొచ్చి విద్యారంగాన్ని డెవలప్మెంట్ చేసిందని తెలిపారు. ఈర్యక్రమంలో సీడీసి ఛైర్మన్ గొల్ల బాబు, మండల అధ్యక్షుడు నాగారపు బీచుపల్లి యాదవ్, టౌన్ అధ్యక్షులు పోతుల పల్లి శ్రీనివాస్, మాజీ జడ్పీటీసీ పీజే బాబు, మాజీ ఉప సర్పంచ్ ఎన్.జే బోయేజ్, మండల కార్యదర్శి ప్రధాన కార్యదర్శి ఎల్లంపల్లి నరేందర్ రెడ్డి, బీసీ సెల్ అధ్యక్షులు కరాటే మేస్త్రి శ్రీనివాసులు యాదవ్, మైనార్టీ సెల్ సలీమ్ ఖాన్,జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణారెడ్డి, డైరెక్టర్ చంద్ర శేఖర్ రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు జేఎం మిషేక్, మాజీ సర్పంచ్ శివరామ్, నిర్విన్ మాజీ సర్పంచ్ విశ్వనాథం, పెయింట రాములు, సాయిల్ గౌడ్, బాల్ రెడ్డి, సుభాష్, మోహన్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ సురేందర్ రెడ్డి, ఫిషర్ మ్యాన్ సంద వెంకటేష్,శంకర్, వెంకటేష్ రెడ్డి, ఎన్ఎస్.యుఐ నాయకులు ముస్తఫా, వలుగు మాన్ శ్యామ్, పసుపుల రమేష్, మొద్దు నవీన్ రెడ్డి, యూత్ అధ్యక్ష్యులూ కరాటే శివ, మైబార్టీ టౌన్ అధ్యక్షులు ఇజాజ్ భాయ్, ముజీబ్, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఇందిరా గాంధీ జయంతి వేడుకలు



**మదనాపురం మేజర్ న్యూస్ :** మదనాపురం మండల కేంద్రంలో ఇందిరా గాంధీ జయంతి వేడుకలు మదనాపురం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా జరిపారు.ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా నివాళులు అర్పించిన మదనపురం మార్కెట్ యార్డ్ చైర్మన్ పల్లె పాగ ప్రశాంత్ ప్రశాంత్ మాట్లాడుతూ ఇందిరా ప్రియదర్శిని భారతదేశపు మొట్టమొదటి, ఏకైక మహిళా ప్రధానమంత్రి. ఆమె 1966 నుండి 1977 వరకు వరుసగా 3 పర్యాయాలు, 1980లో 4వ పర్యాయం ప్రధానమంత్రిగా పనిచేసింది. ఆమె భారత తొలి ప్రధానమంత్రి జవహర్ లాల్ నెహ్రూ ఏకైక కుమార్తె. జవహర్ లాల్ నెహ్రూకి మొదటి సారి ప్రధాన మంత్రిగా ఉన్నప్పుడు ప్రధానమంత్రికి కార్యదర్శిగా జీతం లేకుండా పనిచేసింది. 1964 సంవత్సరములో తండ్రి మరణం తరువాత రాజ్యసభకు ఎన్నిక అయింది. లాల్ బహదూర్ శాస్త్రి మంత్రి మండలిలో ప్రసారశాఖ మంత్రిగా పనిచేసింది. అనంతరం గవర్నమెంట్ హాస్పిటల్లో పండ్లు పంచిపెట్టిన మండల నాయకులు ఈ కార్యక్రమంలో మండల నాయకులు, గ్రామ నాయకులు, యువనాయకులు పాల్గొన్నారు.

## నేడు దివ్యాంగులకు ఆటల పోటీలు

**పాలమూరు మేజర్‌న్యూస్:** అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం పురస్కరించుకొని నేడు జిల్లా కేంద్రంలోని స్టేడియం గ్రౌండ్లో ఆటల పోటీలు నిర్వహించనున్నట్లు జిల్లా మహిళా, శిశు, దివ్యంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ అధికారి జరీనా బేగం మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అందులకు చెస్,పరుగు పందెం, షాట్ పుట్, దివ్యాంగులకు ట్రై సైకిల్, వీల్ చైర్,క్యారమ్, పరుగు పందెం, బధిరులకు పరుగు పందెం, షాట్ పుట్ క్యారమ్స్, స్త్రీలు పురుషులకు వేరువేరుగా ఆటలు పోటీలు ఉంటాయని తెలిపారు. ఆసక్తి కలిగిన దివ్యాంగులు ఆధార్ కార్డు సదరం సర్టిఫికెట్లు తీసుకొని నేడు ఉదయం 9 గంటలకు స్టేడియం గ్రౌండ్ కు వచ్చి పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు.

## న్యాస్ పరీక్షకు అనుగుణంగా విద్యార్థుల సామర్థ్యాలను పెంచాలి

### - నర్వ మండల విద్యాధికారి రామకృష్ణ



**నర్వ మేజర్ న్యూస్:** జాతీయ స్థాయిలో నిర్వహించే న్యాష్ పరీక్షలో నర్వ మండలాన్ని జిల్లాలో ప్రథమ స్థానంలో ఉంచాలని అందుకు అనుగుణంగా ప్రాథమిక పాఠశాలలోని న్యాస్ పరీక్ష నిర్వహించే మూడో తరగతి విద్యార్థులకు ప్రత్యేకంగా బోధించాలని నర్వ మండల విద్యాధికారి రామకృష్ణ సూచించారు. మంగళవారం రోజు నర్వ ప్రాథమిక పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. మూడవ, నాల్గవ, ఐదవ తరగతి విద్యార్థులను తెలుగు, ఆంగ్లం, గణితంలో వారి వారి సామర్థ్యాలను పరీక్షించారు. విద్యార్థుల సామర్థ్యాల పై సంతృప్తిని వెలిబుచ్చారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులతో ప్రతిరోజు ఎఫ్ఆర్ఎస్ అటెండెన్స్ తీయాలని, మండలము నుంచి వచ్చే రిపోర్టులు ఎప్పటికప్పుడు పెండింగ్ లేకుండా పంపాలని సూచించారు. ఇట్టి కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వేణుగోపాల్ రెడ్డి, ఉపాధ్యాయులు రాజు నాగలక్ష్మి ,అనిత, రాజేష్ హరిశంకర్ ఉన్నారు.

## కారు ఢీకొని వ్యక్తి దుర్మరణం

**రాజాపూర్, మేజర్‌న్యూస్:** కారు ఢీకొని ఓ వ్యక్తి దుర్మరణం చెందిన సంఘటన మంగళవారం రాజాపూర్ మండల కేంద్రంలో చోటుచేసుకుంది. రాజాపూర్ ఎస్ఐ రవి నాయక్ తెలిపిన వివరాల ప్రకారం.. రాజాపూర్ మండలం మల్లేపల్లి గ్రామపంచాయతీలోని సోమ్లు తండాకు చెందిన హీర్య నాయక్ పశు వును తీసుకొని రోడ్డు దాటుతున్న క్రమంలో జడ్చర్ల వైపు నుంచి అతివేగంగా వస్తున్న కారు ఢీకొంది. ఈ ప్రమాదంలో హీర్య నాయక్ కు తీవ్ర గాయాలు కాగా అక్కడికక్కడే దుర్మరణం చెందారు. పశువుకు సైతం గాయాలయ్యాయి. ప్రమాద సంఘటనపై మృతుని కుమారుడు పాత్లావత్ కృష్ణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రవి నాయక్ తెలిపారు.

## ఘనంగా ఇందిరా గాంధీ జయంతి



**రాజాపూర్, మేజర్ న్యూస్ :** ఇదిరాగాంధీ జయంతి వేడుకలు మంగళవారం మండల కేంద్రంలో ఘణంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కత్తెర కృష్ణయ్య (కాంగ్రెస్అధ్యక్షులు) కాంగ్రెస్ నాయకులు,పోలేపల్లి యాదయ్య, గోవర్ధన్ రెడ్డి,%+% రమేష్,కృష్ణయ్య గౌడ్, నరహరి, శ్రీధర్ రెడ్డి,నజీర్ బేగ్, విక్రమ్ రెడ్డి,%ఖ% వెంకటేష్, శివకుమార్ కావలి,కిషన్ నాయక్, బాసు నాయక్,లక్ష్మణ్ నాయక్,శివ,చిన్న, శివకుమార్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కార్తీకమాసలలో భక్తుల సందడి



**ఆలంపూర్ మేజర్ న్యూస్ :** అష్టాదశ శక్తిపీఠాలలో ఐదవ శక్తిపీఠమైన శ్రీ జోగులాంబ దేవి దక్షిణ కాశీగా పిలవబడే బాల పరమేశ్వర స్వామి ఆలయాలలో కార్తిక మాసాలలో మంగళవారం ఆలయాలలో భక్తుల సందడి అధికంగా నెలకొంది. బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయంలో అభిషేకాలు జోగులాంబ దేవి అమ్మవారి ఆలయంలో కుంకుమార్చన పూజలు భక్తులు చేశారు. కార్తిక దీపాలలో ఆలయాలు భక్తులతో మంగళవారం వేలాదిమందితో కిటకిట లాడాయి. సామాన్య భక్తుల కొరకు ఆలయ అధికారులు ప్రత్యేక ఏర్పాట్లను చేశారు.

## జిల్లాలో త్రాగునీరు పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి సారించాలి : జిల్లా కలెక్టర్

**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** జిల్లాలో తాగు నీరు, పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. మంగళవారం ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని కలక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లాస్థాయి తాగు నీరు, పారిశుధ్య కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మరుగుదొడ్లు లేని ఇల్లు ఉండకుండా చూడాలని, పేదలకు స్వచ్ఛ భారత్ కింద ఉచిత మరుగుదొడ్లు నిర్మించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. మరుగుదొడ్లు లేని ఇళ్ళు జిల్లాలో 365 గుర్తించడం జరిగిందని జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి కలక్టర్ దృష్టికి తీసుకురాగా గుర్తించిన వాటికి వెంటనే మంజూరు చేసి యుద్ధప్రాతిపదికన కట్టించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అన్ని గ్రామ పంచాయతీలోని పాఠశాలలు, హెల్త్ సెంటర్ లు, అంగన్వాడి కేంద్రాల్లో, పంచాయతీ భవనాల్లో, గ్రామ మురుగు నీరు కాలువ చివరలో కమ్యూనిటీ ఇంకుడు గుంతలు చేయించాలని తద్వారా నీరు భూమిలో చేరి భూగర్భజలాలు పెంచేందుకు దోహదపడుతుందన్నారు. స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లోని పారిశుధ్య కార్మికులకు సన్మానం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. తాగు నీరు కలుషితం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ఎప్పటి కప్పుడు నీటి పరీక్షలు నిర్వహిస్తూ ప్రజలకు కలుషితం లేని స్వచ్ఛమైన తాగునీరు సరఫరా చేసే విధంగా చర్యలు తీసుకోవాలని మిషన్ భగీరథ అధికారిని ఆదేశించారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, పి.డి. డిఆర్డిఏ ఉమాదేవి, మిషన్ భగీరథ కార్యనిర్వహక ఇంజనీరు మేఘా రెడ్డి, డి.పి ఓ సురేష్, జిల్లా వ్యవసాయ అధికారి గోవింద్ నాయక్, డి.పి ఆర్. ఓ సీతారాం తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఇందిర మహిళాశక్తి క్యాంటీన్ ప్రారంభోత్సవం : మండల కాంగ్రెస్ అధ్యక్షులు బీసం చెన్నయ్య సాగర్



**నర్వ మేజర్ న్యూస్:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళా సాధికారత, మహిళా సంఘాల సభ్యులను ఆర్థికంగా బలోపేతం చేయడమే లక్ష్యంగా తీసుకున్న ఇందిర మహిళా శక్తి పథకం ద్వారా ఎంపిక కాబడిన ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ నేడు నర్వ మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయం దగ్గర ఉదయం 11 గంటలకు ప్రారంభోత్సవ కార్యక్రమం ఉంటుందని నర్వ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బిసం చెన్నయ్య సాగర్ తెలిపారు. ఇట్టి కార్యక్రమానికి మక్తల్ శాసనసభ్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొంటున్నారని తెలియజేశారు. కావున మండలంలోని జిల్లా నాయకులు, మండల నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, మహిళా కాంగ్రెస్, ఎసి,ఎస్టీ,బిసి, మైనారిటీ, యువజన కాంగ్రెస్,%చీూఖ×%, అధ్యక్షులు, అన్ని గ్రామాల అధ్యక్షులు, మహిళా సంఘాల నాయకులు, హాజరుకావాలని నర్వ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బి సమస్యన్నయ్య సాగర్ తెలిపారు.

## డిసెంబర్ 14న నిర్వహించే జాతీయ లోకాదాలను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలి

### - జిల్లా కోర్టు జడ్జి ఏం ఆర్ సునీత



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** 14 12 24 నాడు జరిగే జాతీయ లోక్ అదాలత్ గురించి పోలీసు వారు మరియు న్యాయమూర్తులతో సంయుక్త సమావేశము నిర్వహించిన ఎం.ఆర్ సునీత ప్రిన్సిపల్ జిల్లా జడ్జి మరియు చైర్ పర్సన్, జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ వనపర్తి. 14 12 24 నాడు జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నామని దాని సందర్భంగా రాజీ పడదగిన క్రిమినల్ కేసులు , చెక్ బౌన్స్ కేసులు, ఎక్సైజ్ కేసులు డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు, ఈ చలాన్ కేసులు, పెట్టి కేసులు మరియు చిన్న చిన్న కేసులు పరిష్కరించుకోవాలని కోరారు. అలాగే 23.11.24, 30.11.24 మరియు 7.12.24 తేదీలో జరిగే ముందస్తు లోక్ అదాలత్‌లను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అలాగే ప్రతి ఒక్క క్రిమినల్ కేసుల్లో నోటీసుని సర్వ్ చేయాలని ఆ రిపోర్ట్ కాపీని సబ్మిట్ చేయాలని కూడా కోరారు. ఈ సమావేశంలో వి రజిని సీనియర్ సివిల్ జడ్జ్ మరియు సెక్రెటరీ, జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ, వనపర్తి గారు, బి రవికుమార్, జూనియర్ సివిల్ జడ్జిగారు, బి శ్రీలత, మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జిగారు, వై జానకి, రెండవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి గారు, డిప్యూటీ సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ వెంకటేశ్వరరావు గారు, టి శ్రీనివాస చారి, స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ గారు కే వెంకటరమణ, అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్, బాలనాగయ్య చీఫ్ లీగల్ డిఫెన్స్ కౌన్సిల్, ఉత్తరయ్య డిప్యూటీ లీగల్ డిఫెన్స్ కౌన్సిల్, శ్రీదేవి మరియు రఘు అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్స్, లోకదాల సిబ్బంది కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజా పాలన కళయాత్ర వాహనాన్ని జెండా ఊపి ప్రారంభించిన కలెక్టర్



**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** ప్రజా పాలన– ప్రజా విజయోత్సవాలు సందర్భంగా ప్రజా పాలన కళయాత్ర వాహనాన్ని జిల్లా కలెక్టర్ సంతోష్ జెండా ఊపి ప్రారంభించారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయం ఆవరణలో కళ యాత్ర వాహనంను ప్రారంభించిన అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రభుత్వం ఏర్పడీ ఏడాది పూర్తి అయినందున ఈనెల 19 నుంచి డిసెంబర్ 7 వరకు 19 రోజుల పాటు రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ప్రజా విజయోత్సవాలను నిర్వహించేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేసింది. ఇందులో భాగంగా జిల్లాలో పెద్ద ఎత్తున ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారెంటీ పథకాలలో మహిళలకు ఆర్టీసీలో ఫ్రీ బస్సు ప్రయాణం, 500 రూపాయలకు సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రాజీవ్ ఆరోగ్యశ్రీ, ఇందిరా మహిళా శక్తి, 50వేల ఉద్యోగాలు, వ్యవసాయ రుణమాఫీ, మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు, పథకాలతో పాటు ప్రభుత్వం అమలు చేస్తున్న అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజలలో చైతన్య పరిచేలా కార్యక్రమాలు చేయాలని ఆయన అన్నారు. ఈ ప్రజాపాలన ప్రజా విజయోత్సవాలను జిల్లా వ్యాప్తంగా తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులతో పెద్ద ఎత్తున ప్రదర్శనలు చేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ, నర్సింగరావు ,ఏవో వీరభద్రప్ప, ఎస్సి కార్పొరేషన్ ఈడి రమేష్ బాబు, క్రీడాల అధికారి బి. ఎస్ ఆనంద్, గద్వాల్ తహసిల్దార్ మల్లికార్జున్, జెడ్పిసిఓ కాంతమ్మ, తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

## తహసిల్దార్‌లు ప్రతిరోజు 3 వరి కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేయాలి : కలెక్టర్

**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** తహసిల్దార్లందరూ ప్రతిరోజు తమ మండల పరిధిలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో మూడింటిని సందర్శించి, కొనుగోళ్లు జరుగుతున్న తీరును పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాల్లో అదనపు కలెక్టర్ రెవెన్యూ వెంకటేశ్వర్లు తో కలిసి తహసిల్దార్లతో ధాన్యం కొనుగోళ్ల అంశంపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ తహసిల్దార్లందరూ ప్రతిరోజు తమ మండల పరిధిలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో మూడింటిని సందర్శించాలన్నారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో పని సక్రమంగా నడుస్తుందా లేదా పర్యవేక్షణ చేయాలన్నారు. ధాన్యంలో ఉన్న తాలుని సక్రమంగా తొలగిస్తున్నారా లేదా పర్యవేక్షణ చేయాలన్నారు. ప్రతి కొనుగోలు కేంద్రంలో ధాన్యంలో తాలు లేకుండా చేసేందుకు ఫ్యాన్లు, సహా సరిపడు గన్ని బ్యాగులు, టార్పాలిన్ కవర్లు ఏర్పాటు చేయమని ఆదేశించడం జరిగిందని అవి ఉన్నాయా లేదా తనిఖీ చేయాలి అన్నారు. అదేవిధంగా తహసీల్దార్లు, ఆర్ఐ లు తమ మండల పరిధిలో ఉన్న మిల్లులను సందర్శించి అక్కడ ధాన్యం దింపుకోవడంలో ఏమైనా సమస్యలు ఉన్నాయా అనే విషయం పై ఫీడ్ బ్యాక్ ఇవ్వాలన్నారు. మిల్లర్లు ధాన్యం దింపుకున్న తర్వాత తప్పకుండా రసీదు పత్రాన్ని ఫోటో తీసి పిపిసికి పంపుతున్నారా లేదా తనిఖీ చేయాలన్నారు. వారు ఫోటో పంపితేనే రైతులకి సకాలంలో నగదు అందుతుందని, లేదంటే రైతులకు నగదు అందడంలో ఆలస్యం అవుతుందని చెప్పారు. కాబట్టి రైతులకు ఇబ్బంది కలగకుండా మిల్లులను సందర్శించి మిల్లర్లు ధాన్యం అన్లోడ్ చేసుకున్నట్లుగా రసీదు ఫోటో పంపుతున్నారా లేదా అనేది తనిఖీ చేయాలన్నారు. వరి ధాన్యం మిల్లుకు పంపిన తర్వాత, అక్కడ అన్లోడ్ కాకపోతే ఎందుకు కాలేదో ఆరా తీయాలన్నారు. సమావేశంలో సివిల్ సప్లై అధికారి కాశీ విశ్వనాథ్, సివిల్ సప్లై డిఎం వై పీ రమేష్, తాసిల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 23 న దివ్యాంగులకు జిల్లా స్థాయి ఆటల పోటీలు

**నారాయణపేట మేజర్ న్యూస్:** ఈ నెల 23 న అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవము సందర్భంగా దివ్యాంగులకు జిల్లా స్థాయి ఆటల పోటీలు స్థానిక మినీ స్టేడియం నందు జరుగునని మహిళ , శిశు , దివ్యాంగుల, వయోవృద్ధుల, జిల్లా సంక్షేమ అధికారి జయ మంగళవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఆసక్తి గల దివ్యాంగులు ఆరోజు ఉదయం 9 గంటలకు హాజరు కాగలరు. జిల్లాలోని దివ్యాంగుల అందరికి జూనియర్స్ (10–17 సం), సీనియర్స్ (18–54సం ) విభాగాలలో ఆటల పోటీలు నిర్వహించబడును. ఇట్టి ఆటల పోటీలో పాల్గొనే దివ్యాంగులు సదరం మరియు ఆదార్ కార్డు తీసుకొని రావాలని అలాగే ఇందులో గెలుపొందిన మొదటి విజేతలను రాష్ట్ర స్తాయి పోటీలకు పంపబడును కావున ఆసక్తి ఉన్న దివ్యాంగులు అందరు పాల్గొనని కోరారు ఇతర వివరముల కొరకు జిల్లా సంక్షేమ అధికారి , మహిళా శిశు దివ్యాంగుల మరియు వయో వృద్ధుల శాఖ , నారాయణపేట కార్యాలయం నందు సంప్రదించగలరని తెలియజేశారు.

## వరి కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా స్పెషల్ కలెక్టర్



**కోయిలకొండ మేజర్ న్యూస్:** మండలంలో ఉన్న గార్లపాడు గ్రామపంచాయతీ లోని ఏర్పాటు చేసిన వారి కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం జిల్లా స్పెషల్ కలెక్టర్ మోహన్ రావు పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా స్పెషల్ కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం సన్న రకం పండించిన రైతుల వరి ధాన్యానికి 500 బోనస్ అందించడం జరుగుతుందని తెలిపారు. మండలంలో వరి ధాన్యం పండించిన రైతులు వరి కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా స్పెషల్ కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో , సీఈఓ శ్రీరామ్ , ఏఈఓ కొండారెడ్డి, భాస్కర్ , తదితరులు పాల్గొన్నారు.

## పబ్లిక్ టాయిలెట్స్‌ను పరిశుభ్రంగా ఉంచండి : మున్సిపల్ చైర్మన్ సత్యం




**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** పబ్లిక్ టాయిలెట్స్ ను పరిశుభ్రంగా ఉంచాలని మున్సిపల్ చైర్మన్ సత్యం తెలిపారు. మంగళవారం నేషనల్ టాయిలెట్స్ డే సందర్భంగా పట్టణ పరిధిలోని కమ్యూనిటీ టాయిలెట్ లలో ఉత్తమ టాయిలెట్ నిర్వాహకులకు శాలువతో సత్కరించి ప్రోత్సహించారు, పట్టణ పరిధిలో ఉన్న టాయిలెట్స్ ను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు, ఈ కార్యక్రమంలో కమిషనర్ మహమ్మద్ షేక్, వైస్ చైర్మన్ మహామ్మద్ షాహెద్, నాయకులు తాహెర్ అలీ, పుర సిబ్బంది తదితరులు ఉన్నారు.

## నేడు శ్రీ కురుమూర్తి స్వామి దర్శనానికి మాజీ మంత్రి హరీష్ రావు రాక

### - బి.ఆర్.ఎస్ .పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొనాలి :మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి



**మదనాపురం మేజర్ న్యూస్ :** పేదల తిరుపతి కురుమూర్తి స్వామి వారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో 20 వ తేదీన ఉదయం 10 :30 గంటలకు శ్రీశ్రీశ్రీ కురుమూర్తి స్వామి వారిని మాజీ మంత్రి వర్యులు సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. వీరితో పాటు మాజీ మంత్రి వర్యులు శ్రీనివాస్ గౌడ్, నిరంజన్ రెడ్డి, ,ఎమ్మెల్సీలు నవీన్ కుమార్, చల్లా వెంకట్రామిరెడ్డి, ఎమ్మెల్యే విజయుడు ఉమ్మడి జిల్లాకు సంబంధించిన మాజీ ఎమ్మెల్యేలు,మాజీ ఎంపీలు,మాజీ కార్పొరేషన్ చెర్మన్లు పాల్గొనున్నారు. కావున వివిధ మండలాల గ్రామాల నుండి టిఆర్ఎస్ బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు నాయకులు పెద్ద ఎత్తున పాల్గొనవలసిందిగా కోరుతున్నారు.

## దేవరకద్ర రైల్వే లైన్‌ను పరిశీలించిన డిఆర్ఎం

### - రైల్వే సమస్యలపై డిఆర్ఎం.కు వినతి పత్రం.అందజేతా



**దేవరకద్ర మేజర్ న్యూస్ :** దేవరకద్ర మండలంలో డబుల్ రైల్వే లైన్ ను మంగళవారం పరిశీలించిన డిఆర్ఎం లోకేష్ విష్ణోయ్. ఈ సందర్భంగా డి ఆర్ ఎం కు దేవరకద్ర రైల్వే స్టేషన్ మాస్టర్ పుష్పగుచ్చం అందజేసి స్వాగతం పలికారు. దేవరకద్ర రైల్వే డబుల్ లైన్ ను, స్టేషన్ లోని సిగ్నల్స్, సమస్యలు,పరిశీలించి రైల్వే ఓవర్ బ్రిడ్జి ,పరిసరాలను గమనించారు. స్టేషన్ లో ప్రయాణికులకు అన్ని సౌకర్యాల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. దేవరకద్ర నాయకులు, ప్రజలు, డిఆర్ఎం కు వినతిపత్రం అందజేశారు. దేవరకద్ర రైల్వే స్టేషన్ జంక్షన్ లో రైళ్ల నిలుపుదల గురించి రైల్వే డిఆర్ఎం కు వినతిపత్రం అందజేశారు. కావున మాపై దయ ఉంచి దేవరకద్రలో రైళ్లు ఆపాలని డిఆర్ఎమ్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా డిఆర్ఎం మీ సమస్యలను త్వరగా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. దేవరకద్ర ప్రజలు, నాయకులు ఫారూఖ్ అలీ, అంజన్ కుమార్ రెడ్డి, ప్రభాకర్,గోవర్ధన్ రెడ్డి, జవహర్ కృష్ణంరాజు, అంజిల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## పిల్లల్లో ఉన్న మేధాశక్తిని వెలికి తీయాలి : ఎమ్మెల్సీ గోరటి వెంకన్న







**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** పిల్లల్లో ఉన్న మేధాశక్తిని వెలికి తీసినప్పుడే వారిలో ఉన్న ప్రతిభ కనబడుతుందని ఎమ్మెల్సీ గోరటి వెంకన్న అన్నారు. మంగళవారం కల్వకుర్తి పట్టణంలోని రాయల్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన బాలోత్సవ పిల్లల జాతర కార్యక్రమం ఘనంగా నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు, అంతకుముందు మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం, బాలోత్సవం కమిటీ రాష్ట్ర నాయకులు వీరాంజనేయులు, బాలోత్సవ కమిటీ కన్వీనర్ టి, చెన్నయ్య తదితరులు జెండా ఆవిష్కరించి కార్యక్రమాన్ని ప్రారంభించారు, అనంతరం వారు మాట్లాడుతూ పిల్లల జాతర కల్వకుర్తిలో ఇంత ఘనంగా నిర్వహించడం చాలా గొప్ప విషయమన్నారు, ఇలాంటి కార్యక్రమాలు చేయడం వల్ల పిల్లల్లో దాగివున్న సృజనాత్మక శక్తి, నైపుణ్యం మట్టిలో నుండి మాణిక్యాలు బయటపడతారన్నారు, పిల్లల్లో మానసిక ఉల్లాసం, ధైర్యంతో పాటు మానవ విలువలు, సోదర భావం, పోటీ తత్వం ఏర్పడుతుందన్నారు, బాలోత్సవ పిల్లల జాతర కు కల్వకుర్తి మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల నుండి దాదాపు 1500 మంది హాజరై వివిధ సాంస్కృతిక కార్యక్రమాలలో తమ ప్రతిభను కనబరిచారు, బతుకమ్మ, కోలాటం, జానపద గేయాలు, నృత్యాలు, ఉపన్యాసం, చిత్రలేఖనం తదితర సాంస్కృతిక కార్యక్రమాలలో ఉత్సాహంగా పాల్గొన్నారు, ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ షాహిద్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బృంగి ఆనంద్ కుమార్ జిల్లా కన్వీనర్ లక్ష్మణ్, కోకన్వీనర్ వెంకటయ్య, కమిటీ సభ్యులు లక్షణామూర్తి, ఖాదర్ పాషా, వెంకటేశ్వర్లు, పాండయ్య, నరేష్, ఎల్లయ్య, కృష్ణ ,లింగం, పర్వతాలు, యుటిఎఫ్ రాష్ట్ర జిల్లా నాయకులు చిన్నయ్య, నెహ్రూ ప్రసాద్ ,వెంకటయ్య, నరసింహ, పవన్, రామేశ్వరయ్య, సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు, ఎంప్లాయిస్ వాయిస్ పత్రిక ఎడిటర్ కె, వెంకటేశ్వర్లు, యుటిఎఫ్ మాజీ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు ఏపీ, మల్లయ్య, కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పరశురాములు, రైతు సంఘం నాయకులు టి, కిషోర్ ఎస్. ఎఫ్. ఐ జిల్లా నాయకులు జమాలుద్దీన్, ప్రజానాట్యమండలి జిల్లా కన్వీనర్ జగన్, జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు బి, చంద్రశేఖర్, వివిధ ప్రజాసంఘాల నాయకులు తదితరులు ఉన్నారు.

## బిజెపి, బీఆర్ఎస్ కుట్రలు సాగవు : మైనారిటీ ఫైనాన్స్ కోర్పొరేషన్ చైర్మన్ ఓబేదుల్లా కొత్వాల్



**పాలమూరు మేజర్ న్యూస్:** తెలంగాణ సంక్షేమ కోసం పనిచేస్తున్న తమ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని అడ్డు కోవాలని చూస్తున్న బిజెపి, బీఆర్ఎస్ కుట్రలు సాగబోవని మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఓబేదుల్ల కొత్వాల్ అన్నారు. మంగళవారం డిసిసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత కెసిఆర్ బిఆర్ఎస్ ప్రభుత్వం ఏడు లక్షల కోట్ల అప్పు చేసి రాష్ట్రాన్ని దివాలా తీయించినప్పటికీ తెలంగాణ ప్రజల ఆశయాలు, ఆకాంక్షలు తీర్చేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్రంగా కృషి చేస్తున్నారని తెలిపారు. ఏడాది పాలనలో పేదరిక నిర్మూలన, యువతకు ఉపాధి, రైతు సంక్షేమం, ఎస్సీ, ఎస్టీ, బీసీ,మైనార్టీ కార్పొరేషన్లను బలోపేతం చేస్తూ ముందుకు సాగుతున్నామన్నారు. యూనివర్సిటీలో వైస్ ఛాన్సర్ల నియామకం, ఉద్యోగాల భర్తీ అందుకు నిదర్శనం అన్నారు. ఇప్పటికే 18 వేల కోట్లు రుణమాఫీ చేశామని, రైతు భరోసా, కోటి మందికి పైగా మహిళలకు ఉచిత బస్సు సదుపాయం, మహిళలను కోటీశ్వరులు చేయాలని, 20 లక్షల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం వంటివి ఎలాంటి పైరవీలకు తావు లేకుండా ముందుకు సాగుతున్నమన్నారు. కొడంగల్ నియోజకవర్గం అభివృద్ధి పనుల కోసం ప్రాజెక్టులు,ఫార్మా అవసరాలరీత్యా 2,500 కోట్లతో భూసేకరణ చేపడితే బీఆర్ఎస్ నాయకులు అమాయకులను రెచ్చగొట్టి అడ్డుకోవడం సరైంది కాదన్నారు. యూపీఏ పాలనలో ప్రభుత్వ అవసరాలకు భూమి సేకరిస్తే మూడు రెట్లు ఎక్కువ నష్ట పరిహారం ఇచ్చేలా చట్టం చేసిందని గుర్తు చేశారు. విద్యార్థి దశ నుండి తాను అనేక ఉద్యమాలు చేశానని ఎన్నడూ కలెక్టర్ల పై అధికారులపై దాడి చేయలేదని వివరించారు. కేటీఆర్ డైరెక్షన్లోనే అధికారులపై దాడి జరిగిందని ఆరోపించారు. సమావేశంలో పిసిసి స్పోక్స్ పర్సన్ జహీర్ అక్తర్ , కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సత్తూరు చంద్రకుమార్ గౌడ్, ప్రచార కార్యదర్శి సీ.జే బెనహర్, మత్స్య సహకార సంఘం జిల్లా అధ్యక్షులు గంజి అంజనేయులు, నాయకులు అజ్మత్ అలీపాల్గొన్నారు.

## రాంపూర్ కెనాల్ నిర్మాణానికి సర్వే ప్రారంభం



**లింగాల,మేజర్ న్యూస్:** మండల పరిధిలోని రాంపూర్ శివారులో ఏర్పాటు చేసే రాంపూర్ కెనాల్ కాలువ నిర్మాణానికి మంగళవారం అధికారులు సర్వేను ప్రారంభించారు. బాకారం, వల్లభాపూర్, మానాజి పేట, రాంపూర్ గ్రామాలను కలుపుతూ ఏర్పాటు చేసే ఐదున్నర కిలోమీటర్ల మేరకు కాలువను ఏర్పాటు చేయనునున్నారు. ఈ కాలువలను నూతనంగా నిర్మించే ఉమామహేశ్వర రిజర్వాయర్కు కడపనున్నారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు కింద ఉన్న ఏదుల రిజర్వాయర్ నుంచి రాంపూర్ కెనాల్ కు నీటి సరఫరా జరగనుంది. ఈ కార్యక్రమంలో ఏఈఈ ధీరజ,లింగాల, ఉప్పునుంతల సర్వేయర్లు రాంబాబు, షఫలవుద్దీన్ ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## రేవంత్ రెడ్డి ఏం సాధించారని విజయోత్సవాలు చేసుకుంటున్నారు

### - తెలంగాణ ఉద్యమ నాయకుడు రామలింగం



**మక్తల్ మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి సంవత్సరం అవుతున్న తరుణంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏం సాధించారని విజయోత్సవాలు చేసుకుంటున్నారని రామలింగం అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న మహిళలకు 2500 ఇచ్చినందుకా? ప్రతి ఆడబిడ్డ కు స్కూటీ ఇచ్చారా? కళ్యాణ లక్ష్మి లో తులం బంగారం ఇచ్చారా? గతంలో కేసీఆర్ ఇచ్చిన బతుకమ్మ చీరలు బంధు చేయినందుకా? ఎందుకు సంబరాలు చేసుకోవాలో తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ప్రతి అడపడుచుకీ చెప్పాల్సిన అవసరం ఉంది అని రైతు ప్రభుత్వం అని చెప్పుకుంటున్న కాంగ్రెస్ పార్టీ ఇప్పటి వరకు ఏ ఒక్క రైతుకు రైతుబంధు వేశారా ఏం చేస్తున్నారో పాలనా ఎటు పోతుందో మీ పార్టీ లో ఉన్న నాయకులే బహిరంగంగా బయట మాట్లాడుతున్నారు.అని తెలంగాణ రాష్ట్ర ప్రజలకు అర్ధం అయిందని వారు అన్నారు.ఇప్పటి వరకు మీరు చెప్పిన ఆరు గ్యారంటీలకే దిక్కులేదు అని పోయి మహారాష్ట్రలో ప్రచారం చేయడం ముఖ్యమంత్రికి సిగ్గు అనిపించడం లేదా అని తెలంగాణ ఉద్యమ నాయకుడు రామలింగం అన్నారు.

విలేకరులు కావలెను

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

మహబూబ్‌నగర్ జిల్లా : హన్వాడ, కౌకుంట్ల, మూసాపేట, అడ్డాకుల, భూత్పూర్

గద్వాల జిల్లా : ఉండవెల్లి, కేటిదొడ్డి, గట్టు, రాజోలి, మల్దకల్, ఇటిక్యాల, వడ్డేపల్లి, మానోపాడు

నారాయణపేట జిల్లా : నారాయణపేట ప్రతినిధి, రూరల్, ఊట్కూర్, గుండుమాల్

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.

సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు

8008622757